
# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

పచురణ: హైదరాబాద్,తెలంగాణ సంపుటి : 01 సంచిక : 120 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 06-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

హోర్ముజ్ జలసంధిలో భారత నౌకలను అడ్డుకోవడం లేదు



పాలన వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

## ఇకనైనా ఆ పని చేయండి..లేదంటే ప్రాణాలు పోతాయ్ !

- ఇరాన్ దేశానికి మరో స్ట్రాంగ్ వార్నింగ్ పంపాడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇకనైనా ఆయుధాలు వదలాలని కోరారు.
- ఇరాన్ లో ఉన్న సైన్యం, IRGC, పోలీసులు ఆయుధాలు వెంటనే వదిలేయాలని పిలుపునిచ్చారు ట్రంప్.



ఇరాన్ దేశానికి మరో స్ట్రాంగ్ వార్నింగ్ పంపాడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇకనైనా ఆయుధాలు వదలాలని కోరారు. ఇరాన్ లో ఉన్న సైన్యం, మిగతా 2లో

## అమెరికా, ఇజ్రాయెల్‌తో పాటు ఆ దేశాల నౌకలపై కూడా దాడులు చేస్తాం

- హోర్ముజ్ జలసంధిని మూసివేసినట్లు ఇదివరకే ప్రకటించిన ఇరాన్
- అమెరికా, ఇజ్రాయెల్, మిత్రదేశాల నౌకలు వస్తే లక్ష్యంగా చేసుకుంటామని స్పష్టీకరణ
- యుద్ధ సమయంలో హోర్ముజ్‌ను నియంత్రించే హక్కు తమకు ఉందని వెల్లడి



అమెరికా, ఇజ్రాయెల్, యూరప్‌తో పాటు వాటికి మద్దతు పలికే దేశాల నౌకలపై కూడా దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. మిగతా 2లో

## గ్రామీణ సంస్థలకు
# కేంద్రం నిధులు విడుదల

మిగిలిన రూ. 2000 కోట్ల నిధులు కూడా..

నిధుల వినియోగం కోసం ప్రత్యేక బ్యాంకు..

గ్రామీణ స్థానిక సంస్థలకు ఆర్థిక సంఘం కేటాయింపుల కింద 2026లో తెలంగాణకు ఇప్పటివరకు రూ.1,034.42 కోట్ల నిధులు అందజేశారని, ఈ నిధులతో రాష్ట్రంలోని 12,702 గ్రామ పంచాయతీలకు పెద్దఎత్తున ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.



గ్రామీణ స్థానిక సంస్థలకు ఆర్థిక సంఘం కేటాయింపుల కింద 2026లో తెలంగాణకు ఇప్పటివరకు రూ.1,034.42 కోట్ల నిధులు అందజేశారని, ఈ నిధులతో రాష్ట్రంలోని 12,702 గ్రామ పంచాయతీలకు పెద్దఎత్తున ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.తెలంగాణ గ్రామ పంచాయతీలకు మొదటి విడతగా రూ. 259.36 కోట్లు, ఆ తర్వాత రెండవ విడతగా రూ. 387.1 కోట్లు విడుదల మిగతా 2లో

- సాంకేతిక లోపాలు సరిదిద్ది, బాధ్యతను నిర్వర్తించాలి..
- గిరిజన బిడ్డల ప్రాణాలకు మంత్రి పొంగులేటి భరోసా
- ఓజిల్లా ఆసుపత్రిని మరిపించేలా వసతులు..
- ఓవైద్యులు దేవుళ్లతో సమానం.. ఇక్కడే ఉండాలి!
- ఓవిద్య,వైద్యమే మా ప్రభుత్వ అజెండా..
- ప్రజలకు మేలైన పాలన అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.
- శుక్రవారం ఖమ్మం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సన్నాహక సమావేశం

## రెవెన్యూ-అటవీ భూ సమస్యలకు
# శాశ్వత పరిష్కారం

**అటవీ - రెవెన్యూ సరిహద్దు వివాదాలకు ముగింపు..**

**సాగు పద్ధతుల్లో మార్పు.. రైతుల్లో చైతన్యం**

**పార్టీలకు అతీతంగా ప్రజా సేవ..**

**ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ..**

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో గతంలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణాల్లో చోటుచేసుకున్న లోపాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని ప్రాంతాల్లో సరైన లెవల్స్ లేకపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోయి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.



నిర్వహించారు.

ప్రజలకు మేలైన పాలన అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం ఖమ్మం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ

## ప్రతిపక్షాలుగా బీజేపీ, బీఆర్ఎస్ విఫలం



- అందుకే మునిసిపోల్స్‌లో కాంగ్రెస్ గెలుపు
- తెలంగాణ ప్రజలు ప్రత్యామ్నాయ పార్టీ కోసం చూస్తున్నారు: కవిత
- తెలంగాణలో ప్రతిపక్షాలుగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు.

తెలంగాణలో ప్రతిపక్షాలుగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల మిగతా 2లో

## వారి రక్షణకు భారత ప్రభుత్వం
# తీసుకుంటున్న చర్యలేంటి?'

**యుద్ధం మన పెరట్లోకి వచ్చేసింది!**

'యుద్ధం మన పెరట్లోకి ప్రవేశించింది. హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను ముంచేశారు. కానీ ప్రధాని నోరు మెదపడం లేదు.

ప్రస్తుత యుద్ధ వాతావరణంలో భారతదేశానికి దృఢచిత్తం కలిగిన నేత సారథిగా ఉండాల్సిన అవసరం ఉంది.

అమెరికాకు లొంగిపోయిన, రాజీపడిన మోదీ ప్రధానిగా ఉన్నారు' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆక్షేపించారు.



'యుద్ధం మన పెరట్లోకి ప్రవేశించింది. హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను ముంచేశారు. కానీ ప్రధాని నోరు మెదపడం లేదు. మిగతా 2లో

## పశ్చిమాసియా సంక్షోభానికి
# తక్షణం ముగింపు పలకాలి

**ప్రపంచ సంస్థలకు సంస్కరణలు అవసరం**

సైనిక ఘర్షణల ద్వారా పరిష్కారం లభించదు.. యుద్ధం వేళ మోడీ కీలక వ్యాఖ్యలు

ఫిన్లాండ్ అధ్యక్షుడితో భేటీలో ప్రధాని మోదీ పిలుపు

మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి స్టబ్ మద్దతు



పశ్చిమాసియా సంక్షోభం మరింత ముదరకుండా తక్షణమే ముగింపు పలకాల్సిన మిగతా 2లో

## మహిళలు తమ కాళ్ళ మీద
# తాము నిలబడాలి



- చాచా నెహ్రూ పార్క్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి
- మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడాలని హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
- ఈ మేరకు శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మాసాబ్ ట్యాంక్‌లోని చాచా నెహ్రూ పార్క్‌లో పలు వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు.

## విధ్వంసం చేయకుండానే మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు



- 'మూసీ నది బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్'
- మాది వికాసం.. కాంగ్రెస్‌ది విధ్వంసం
- బీఆర్ఎస్ హయాంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామన్న కేటీఆర్

విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూసీ పరివాహక ప్రాంతంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామని గుర్తు చేశారు. ప్రజల ఆస్తులకు నష్టం మిగతా 2లో

- రాజేంద్రనగర్‌లో పొంగులేటి కంపెనీ అక్రమ తవ్వకాలు
- మానస హిల్స్‌కు రేపు బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం
- యంగ్ ఇండియా స్కూళ్లలో అవినీతి అంతాఇంతా కాదు
- టెండర్లలోనే అవినీతి... త్వరలో ఆధారాలు బయటపెడ్తా!
- తన అసమర్థతను రేవంత్ అధికారుల మీదికి తోస్తున్నడు
- ప్రజాపాలన అంటే అడ్డగోలుగా బదిలీల ప్రహసనమేనా?
- అధికారుల మార్పుతో అతలాకుతలం.. ఫలితాలు శూన్యం
- మీడియాతో చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీశ్
- రాష్ట్రంలో పూటపూటకూ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను మార్చడం వల్ల పాలన స్తంభించిపోతున్నది.

## నిబంధనలకు విరుద్ధంగా ఫిక్స్‌డ్ క్రషర్..
# ఫీజులూ ఎగవేత

**నియోపొలిస్‌లో ఆయన గ్యాంగ్ అక్రమ మైనింగ్**

**17 ఎకరాల హెచ్ఎండీఏ భూమి వారికెట్లా కట్టబెడ్తరు?**

**కాగితం మీద పదెకరాల లీజు.. 17 ఎకరాల్లో తవ్వకాలు**



రాష్ట్రంలో పూటపూటకూ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను మార్చడం వల్ల పాలన స్తంభించిపోతున్నది. రేవంత్‌రెడ్డి పాలనలో ఇప్పటివరకు ఐదు సార్లు భారీగా ఉన్నతాధి కారుల మార్పులు చేర్పులు జరిగినయ్. ముఖ్యమంత్రి, మంత్రులకు నచ్చితే ఒకలా.. లేకపోతే మరోలా బదిలీలు చేస్తున్నరు. ఈ అంటే పోస్టింగ్.. మిగతా 2లో

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోవర్టు రాజకీయాలు మానుకోవాలి



- జగిత్యాల బీజేపీలో కోవర్టు వ్యవహారాలపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తీవ్రంగా స్పందించారు.
- పార్టీలో ఉన్న కోవర్టుల కారణంగానే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావడం లేదని ఆయన అన్నారు.

జగిత్యాల బీజేపీలో కోవర్టు వ్యవహారాలపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తీవ్రంగా స్పందించారు. పార్టీలో ఉన్న కోవర్టుల కారణంగానే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం మిగతా 2లో

# ఇకనైనా ఆ పని చేయండి.. లేదంటే ప్రాణాలు పోతాయ్ !

IRGC, పోలీసులు ఆయుధాలు వెంటనే వదిలేయాలని పిలుపునిచ్చారు ట్రంప్.ఇందులో భాగంగానే మరొక్క ఛాన్స్ ఇస్తున్నానని వెల్లడించారు. పోరాటంతో ప్రాణాలు పోవడం తప్ప.. ఏమి మిగలదని సూచించారు. ఇరాన్ ప్రజలకు సహకరించాల్సిన సమయం వచ్చిందని స్పష్టం చేశారు. ఇప్పుడు లొంగిపోతే ప్రాణాలకు ఎలాంటి హాని ఉండబోదని హామీ ఇచ్చారు ట్రంప్.లేదంటే చావు తప్పదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అలాగే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇరాన్ దౌత్య వేత్తలు తమను శరణు కోరి నూతన నిర్మాణానికి సహకరించాలని ట్రంప్ కోరారు. అటు ఇరాన్ సుప్రీం లీడర్ ఎంపిక విషయంలో కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ట్రంప్. ఇరాన్ సుప్రీం లీడర్ ఎంపిక విషయంలో తాను ఇన్వాల్వ్ అవుతానని కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమేనీ కొడుకు మోజ్తాబా సుప్రీం లీడర్ అయ్యే అవకాశం ఉందని... దాన్ని అస్సలు అంగీకరించబోనని స్పష్టం చేశారు. శాంతి, సామరస్యం తీసుకువచ్చే వ్యక్తి ఇరాన్ సుప్రీం కావాలని వెల్లడించారు.

## అమెరికా, ఇజ్రాయెల్‌తో పాటు ఆ దేశాల నౌకలపై కూడా దాడులు చేస్తాం

ఇజ్రాయెల్, అమెరికా తమ దేశంపై దాడులు చేస్తున్న నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని మూసివేసినట్లు ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. దీనితో ఈ జలసంధికి ఇరువైపుల వేలాది నౌకలు నిలిచిపోయాయి. శ్రీలంక సమీపంలో ఇరాన్ యుద్ధ నౌకపై అమెరికా దాడి చేయడంతో అమెరికా ట్యాంకర్ లక్ష్యంగా ఇరాన్ దాడికి పాల్పడింది.తాజాగా, ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ఇజ్రాయెల్, అమెరికాతో పాటు వారికి మద్దతు పలికే దేశాలను కూడా హెచ్చరించింది. ఆ దేశాలకు చెందిన నౌకలను హోర్ముజ్ జలసంధి మీదుగా అనుమతించేది లేదని స్పష్టం చేసింది. హెచ్చరికలను బేఖాతరు చేస్తే ఆ నౌకలు లక్ష్యంగా దాడులు చేస్తామని తెలిపింది. అంతర్జాతీయ చట్టం, సంబంధిత తీర్మానాలకు అనుగుణంగా యుద్ధ సమయంలో హోర్ముజ్‌ను నియంత్రించే హక్కు తమకు ఉందని తెలిపింది.ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్, యూరప్‌తో పాటు వాటికి మద్దతిచ్చే దేశాల నౌకలను కూడా లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ తెలిపింది. చైనా జెండాలు ఉన్న నౌకలను అనుమతిస్తామని ఇరాన్ ఇప్పటికే స్పష్టం చేసింది. గల్ఫ్ దేశాల నుంచి భారత్, చైనా వంటి దేశాలకు హోర్ముజ్ జలసంధి మీదుగా చమురుతో పాటు పలు ఉత్పత్తులు రవాణా అవుతాయి.

## ప్రతిపక్షాలుగా బీజేపీ, బీఆర్ఎస్ విఫలం

కవిత విమర్శించారు. ఆ రెండు పార్టీలను తెలంగాణ ప్రజలు నమ్మటం లేదని అన్నారు. అందువల్లే ఒక్క హామీ కూడా నెరవేర్చకపోయినా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలుచుకోగలిగిందని తెలిపారు. కవిత గురువారం కుటుంబసభ్యులతో కలిసి తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శనానికి వెళ్లారు. అంతకు ముందు రేణిగుంట విమానాశ్రయం, అలిపిరి వద్ద మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణ ప్రజలు ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని చూరగొనే విధంగా కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఎన్నికలే ధ్యేయం కాకుండా తెలంగాణ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ విస్మరించిన వర్గాల అజెండానే తమ కొత్త పార్టీ ఎజెండాగా ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రాను అడ్డుపెట్టుకొని పేదలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. తనపై అక్రమంగా లిక్కర్ కేసును పెట్టి నాలుగేళ్లు వేధింపులకు గురిచేశారని, దేవుడి దయతో నిర్దోషిగా బయటపడ్డానని తెలిపారు. కేసులో క్లీన్‌చిట్ వచ్చిన సందర్భంగా జాగృతి శ్రేణులు, తన కుటుంబంతో కాలినడకన మెట్ల మార్గంలో వెళ్లి స్వామివారిని దర్శించుకోవాలన్న మొక్కును చెల్లిస్తున్నట్లు చెప్పారు. తాను వేంకటేశ్వర స్వామిని ఎప్పుడు దర్శించుకున్నా మంచి జరిగిందని, త్వరలో పెట్టబోయే కొత్త పార్టీకి స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. తిరుమల లడ్డు కల్తీ విషయంలో టీటీడీ విశ్వసనీయతను పెంచేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడాలి

మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడాలని హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మాసాబ్ ట్యాంక్‌లోని చాచా నెహ్రూ పార్క్‌లో పలు వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు.హైదరాబాద్ నగరంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన అత్యాధునిక గ్లాస్ లైబ్రరీ,1500 స్థలంలో గ్రంథాలయం, మహిళా శక్తి క్యాంటీన్ మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 99 రోజుల పాటు సాగే ఈ ప్రగతి ప్రణాళిక గ్రామాలు, వార్డుల నుంచి రాజధాని వరకు విస్తరిస్తుందని పేర్కొన్నారు. మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలనీ, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేవలం లబ్ధిదారులుగానే కాకుండా, ఆర్టీసీ బస్సులకు యజమానులుగా మహిళలను మార్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అన్నారు.అంతే కాకుండా ఇంట్లో పేరుకుపోయిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఈ-వేస్ట్ సెంటర్లకు ఇచ్చి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. లైబ్రరీ కోసం పుస్తకాలను విరాళంగా ఇచ్చేందుకు ప్రత్యేక సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెట్విన్ ద్వారా కుట్టు మిషన్ల పంపిణీ మరియు ఇతర స్వయం ఉపాధి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.ఈ 99 రోజుల కార్యాచరణలో విద్య, వైద్యం, పర్యావరణం మరియు భద్రత వంటి అంశాలపై మహిళలు చురుగ్గా పాల్గొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం మహిళా సంఘాలకు 35 కోట్ల రూపాయల సున్నా వడ్డీ రుణాల చెక్కును మంత్రి అందజేసి, మహిళా సంఘాలతో ముఖాముఖి అయ్యారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మరియు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తదితరులు పాల్గొన్నారు.తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సుమారు రూ. 26 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి ప్రసంగించారు.గతంలో కేవలం 30 పడకలతో, అరకొర వసతులతో ఉన్న ఈ ఆసుపత్రి వల్ల ప్రజలు పడ్డ ఇబ్బందులను మంత్రి గుర్తు చేసుకున్నారు. "నాడు ప్రసవం కావాలన్నా, అత్యవసర చికిత్స కావాలన్నా ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లడం తప్ప మరో మార్గం ఉండేది కాదు. కానీ ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వం వచ్చాక, జిల్లా హెడ్ క్వార్టర్ ఆసుపత్రిని మరిపించేలా ఇక్కడ అన్ని వసతులు కల్పిస్తున్నాం. డయాలసిస్ యూనిట్లు, అత్యాధునిక పరికరాలతో కూడిన వైద్యాన్ని రాబోయే కొద్ది నెలల్లోనే ఇక్కడ అందుబాటులోకి తెస్తాం" అని భరోసా ఇచ్చారు.వైద్య సిబ్బంది పనితీరుపై మంత్రి దిశానిర్దేశం చేశారు. "ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు పెట్టి భవనాలు కట్టవచ్చు.. కానీ డాక్టర్ అందుబాటులో ఉంటారనే నమ్మకం రోగికి కలిగినప్పుడే ఆ ఆసుపత్రికి సార్థకత ఉంటుంది. డాక్టర్లు, సిబ్బంది ఎక్కడో ఉండటం కాదు.. ఈ హెడ్ క్వార్టర్స్‌లోనే నివసించాలి. చర్ల, మణుగూరు, ఇల్లందు ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు అద్భుత ఫలితాలు ఇస్తున్నాయి.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోవర్టు రాజకీయాలు మానుకోవాలి

రావడం లేదని ఆయన అన్నారు.కోవర్టు రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. గురువారం జగిత్యాల జిల్లాలో పర్యటించిన ఆయన, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోగ శ్రావణి ఇంటి పై పార్టీ నుంచి సస్పెండ్ అయిన నేతలు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలను అడ్డుకుంటున్నవారు పార్టీలోనే ఉన్న కోవర్టులేనని ఆరోపించిన అరవింద్, ఇలాంటి నాయకులను పార్టీ నుంచి తప్పకుండా బయటకు పంపుతామని హెచ్చరించారు.మరోవైపు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై కూడా విమర్శలు గుప్పించారు. కోవర్టు రాజకీయాలు మానుకోవాలని ఆయనకు హితవు పలికారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో తెలియని పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. భోగ శ్రావణి ఉదాహరణను ప్రస్తావిస్తూ ఆమె పార్టీ మారేటప్పుడు తన పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరిందని చెప్పారు. ఒక మహిళ అయిన ఆమెను చూసి ఎమ్మెల్యే నేర్చుకోవాలని సూచించారు. కేంద్రియ విద్యాలయం కు పది ఎకరాల భూమి కేటాయించడంలో ప్రభుత్వానికి ఏమి ఇబ్బంది ఉందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఒప్పించి అయినా కేంద్రియ విద్యాలయం కోసం భూమి కేటాయింపును సాధించాలని అన్నారు. ఎమ్మెల్యే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఎంపీ అరవింద్ మండిపడ్డారు.

## విధ్వంసం చేయకుండానే మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు

చేయకుండా అభివృద్ధి చేయవచ్చని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు.హైదరాబాద్ నగరంలోని నాగోల్‌లో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ రూ.16 వేల కోట్లతోనే ఆ పనులు చేయవచ్చని అన్నారు.మూసీ సుందరీకరణ పనులను తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని అన్నారు. పైగా ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తామని అన్నారు. హామీల అమలు కోసమే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఇంటిని నిర్మించినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. మూసీ నది బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్'అని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. గురువారం కేటీఆర్ నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ బుల్డోజర్లకు అడ్డంగా నిలబడుతాం. పేదల ఇళ్ళు కాపాడుతాం. మూసీ పేరుతో రేవంత్ రెడ్డి చేస్తోన్న లూటీని అడ్డుకుంటాం. పేము కట్టిన ఇళ్ళకు పెయింటర్ బాబు రంగులు మార్చుతున్నాడు. రేవంత్ హాయంలో ఒక్క ఇల్లు కట్టినట్లు చూపిస్తే.. శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటాను.

# రెవెన్యూ-అటవీ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు.మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో గతంలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణాల్లో చోటుచేసుకున్న లోపాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని ప్రాంతాల్లో సరైన లెవల్స్ లేకపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోయి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు ప్రత్యేకంగా సమావేశమై, ఎక్కడైతే నీరు ఆగుతుందో ఆ ప్రాంతాలను గుర్తించి తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. అవసరమైతే లోపభూయిష్టమైన నిర్మాణాలను తొలగించి, కొత్తగా నిర్మించాలని సూచించారు. ఏ అధికారి హయాంలో ఈ పొరపాట్లు జరిగాయో రికార్డుల్లో నమోదు చేసి, వారిని బాధ్యులను చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్లకు స్పష్టం చేశారు.ఉమ్మడి జిల్లాలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న అటవీ, రెవెన్యూ భూముల వివాదాలను పరిష్కరించేందుకు ఈ 99 రోజుల ప్రణాళికను వేదికగా చేసుకోవాలని మంత్రి సూచించారు. కొత్తగూడెం, సత్తుపల్లి, ఇల్లెందు, వైరా వంటి నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. కలెక్టర్లు, డి.ఎఫ్.ఓలు, రెవెన్యూ యంత్రాంగం ఉమ్మడిగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, సరిహద్దులను ఖరారు చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరగకుండా నూటికి నూరు శాతం పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు.కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, మేయర్లు, చైర్మన్లకు పాలనాపరమైన అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు ఈ నెల 12న ఉమ్మడి జిల్లా స్థాయిలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. అనుభవజ్ఞులైన అధికారులతో ఈ శిక్షణ ఇప్పించడం ద్వారా, గ్రామాల్లో నిధుల వినియోగంపై వారికి స్పష్టత వస్తుందన్నారు. ముఖ్యంగా గత రెండేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న పంచాయతీ నిధులు ఇప్పుడు విడుదలవుతున్నాయని, వాటిని గ్రామాభివృద్ధికి పారదర్శక పద్ధతిలో ఖర్చు చేసేలా విలేజ్ సెక్రటరీలతో కలిసి పని చేయాలని సూచించారు.వ్యవసాయ రంగంలో రైతులు విచక్షణారహితంగా వాడుతున్న ఎరువులు, పురుగుమందుల ప్రభావం భూసారంపై పడుతోందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి రైతుకు భూసార పరీక్షలు, పంట మార్పిడి విధానంపై అవగాహన కల్పించాలన్నారు. అధికారులే నేరుగా రైతుల వద్దకు వెళ్లి ఆధునిక సాంకేతికతను వివరించాలని, అవసరమైతే ఇతర ప్రాంతాల్లోని ఆదర్శ సాగు పద్ధతులను పరిశీలించేందుకు ప్రభుత్వ ఖర్చుతో రైతులకు క్షేత్ర పర్యటనలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉన్నా, గెలిచిన తర్వాత ప్రజాప్రతినిధులందరూ ప్రజల కోసమే పని చేయాలని మంత్రి ఉద్ఘాటించారు. ఈ అభివృద్ధి ప్రణాళికలో అధికార, ప్రతిపక్ష పార్టీలనే భేదం లేకుండా అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో అధికారులు మరింత శ్రద్ధ వహించి ప్రభుత్వ ఆలోచనలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు. పని చేసే వ్యక్తుల సంఖ్య భారీగా పడిపోయిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 2047కి 23 శాతం వయసు మీరిన వారుంటారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 20 నెలల కాలంలో సాధించిన ప్రగతిని, భవిష్యత్ కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభ వేదికగా వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఐటీ, ఉద్యోగ కల్పన, వైద్య, విద్య తదితర కీలక రంగాలపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. కేవలం 20 నెలల్లోనే రాష్ట్రంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని సీఎం అధికారికంగా ప్రకటించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని చంద్రబాబు తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగంలో 2.48 లక్షలు, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 1.46 లక్షలు, వివిధ పరిశ్రమల్లో 95 వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 64 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని గణాంకాలతో సహా వివరించారు. అలాగే మెగా డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్, ఇతర ప్రభుత్వ విభాగాల్లో కలిపి 30,500 ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చామని, అంతకంటే ఎక్కువ ఉద్యోగాలను కల్పించి మాట నిలబెట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేక కమిటీని కూడా నియమించినట్లు వెల్లడించారు.గత ప్రభుత్వ పాలనపై విరుచుకుపడ్డ సీఎం, 2019-24 మధ్య కాలంలో ఏపీ బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో జాకీ, అమర్ రాజా, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయాయని గుర్తు చేశారు. ఆ సమయంలో ఏర్పడిన ప్రతికూల పరిస్థితుల వల్ల 913 కంపెనీలు మూతపడ్డాయని ఆర్బీఐ నివేదికే స్వయంగా వెల్లడించిందని సభ దృష్టికి తెచ్చారు. గతంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు చిరునామాగా ఉన్న ఏపీని, ఇప్పుడు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా మారుస్తున్నామని చెప్పారు. కేవలం 26 కొత్త పాలసీలతో వేగంగా అనుమతులు ఇస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని తెలిపారు. ఇటీవల విశాఖలో జరిగిన సదస్సులో ఏకంగా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, వీటి ద్వారా భవిష్యత్తులో 16 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు.ఎన్డీఏ కూటమి పాలనపై నమ్మకంతో ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీకి క్యూ కడుతున్నాయని చంద్రబాబు తెలిపారు. గూగుల్, టాటా-టీసీఎస్ వంటి దిగ్గజాలు విశాఖకు వచ్చాయని, త్వరలోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, గూగుల్ డేటా సెంటర్లకు శంకుస్థాపన చేయబోతున్నామని ప్రకటించారు. అలాగే ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రూ.1.85 లక్షల కోట్లతో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్, టాటా సంస్థ ద్వారా రూ.6 వేల కోట్ల పెట్టుబడితో మరో యూనిట్ రాబోతోందని చెప్పారు. పెట్టుబడిదారులకు భరోసా కల్పించేందుకు ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ ఎకోసిస్టమ్, విశాఖలో ఐటీ హబ్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువత నైపుణ్యాలకు పదును పెడుతున్నామని అన్నారు.రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని, పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. పీపీపీ అంటే ప్రైవేట్ పరం కాదని, అది ప్రభుత్వ ఆస్తిగానే ఉంటుందని స్పష్టత ఇచ్చారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఫిక్స్‌డ్ క్రషర్.. ఫీజులూ ఎగవేత

ఆ అంటే బదిలీ అన్నట్టుగా ఉన్నది. రేవంత్‌రెడ్డి మేనల్లుడి మనుషులు నియోపొలిస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుంటే ఫిక్స్‌డ్ క్రషింగ్ ప్లాంట్ పెట్టారని మండిపడ్డారు. అసలు హెచ్ఎండీఏకు చెందిన 17 ఎకరాల భూమిని సీఎం మేనల్లుడి అనుయాయులకు ఎలా ఫ్రీగా ఇస్తారని నిలదీశారు. యాక్షన్ ద్వారా ఎందుకు ఆ భూమిని కేటాయించలేదని ప్రశ్నించారు. తెలంగాణభవన్‌లో బుధవారం మీడియా ప్రతినిధులతో హరీశ్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ల్యాండ్ లీజుకిస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలని చెప్పారు. మేనల్లుడి అనుయాయులు రూ.60-70 కోట్లు ప్రభుత్వానికి ఎగ్గొడుతున్నారని తెలిపారు. లెటర్‌లో పది ఎకరాలు ఇస్తే 17 ఎకరాల్లో మైనింగ్ జరుగుతున్నదని మండిపడ్డారు.17 లక్షల క్యూబిక్ మీటర్ల బండకు ఫీజు ఎగ్గొట్టారని, అకడ రెడీమిక్స్‌కు పర్మిషన్ లేదని చెప్పారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే మైనింగ్ కంపెనీకి పెనాల్టీ వేసిన అధికారులు దీనికి ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్ ఎలాంటి అనుమతులు లేకుండా రాజేంద్రనగర్‌లో మైనింగ్ దందా నడుపుతున్నదని, నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ బృందం గురువారం అక్కడికి వెళ్తుందని చెప్పారు. అక్రమ మైనింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను బీఆర్ఎస్ నేతలు అక్కడ ఆధారాలతోసహా ఇస్తారని చెప్పారు. పేలని బాంబులేటి అక్రమ మైనింగ్ గురించి మంగళవారం మీడియాకు ఆధారాలతో వెల్లడిస్తే ఇప్పటివరకు ఎవరూ నోరెత్తలేదని ఎద్దేవాచేశారు. యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణ టెండర్లను 5 శాతం అధిక రేటుకు కట్టబెడుతున్నారని, ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే బయటపెడుతానని చెప్పారు.

ప్రభుత్వమా? బదిలీల అంగడా?

రెండున్నరేండ్లు కావస్తున్నా కాంగ్రెస్ పాలనలో కనీస స్థిరత్వం లేదని హరీశ్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలన చేతగాక, తన అసమర్థతను అధికారుల మీదికి నెట్టేస్తున్నాడని విమర్శించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను పూటకోసారి మారుస్తుంటే పాలనలో ఫలితాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. 'ఇప్పటికే ఐదుసార్లు భారీ బదిలీలు జరిగినయ్. విభాగాధిపతులు సగటున 8 నెలలు కూడా పనిచేయడం లేదు. ఇది ప్రభుత్వమా లేక బదిలీల అంగడా?' అని భగ్గుమన్నారు. విద్యుత్తు శాఖలో రెండేండ్లలో ఐదుగురు అధికారులు మారారని, దీనివల్ల శాఖ అతలాకుతలం కావడమే కాకుండా అవినీతిమయంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. కీలకమైన జీహెచ్ఎంసీ, సింగరేణి, మున్సిపల్, పాఠశాల విద్య, పంచాయతీరాజ్ వంటి కీలక శాఖల్లో నలుగురు నుంచి ఐదుగురు అధికారులను మార్చడం వల్ల పథకాల అమలు కుంటుపడిందని విమర్శించారు.అతి ముఖ్యమైన ఆరోగ్యశ్రీలో ఏకంగా ఎనిమిది మంది అధికారులు మారడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని మండిపడ్డారు. ఒక కలెక్టర్‌కు జిల్లాపై అవగాహన రావడానికి కనీసం ఆరు నెలల సమయం పడుతుందని, ఆ సమయం కూడా ఇవ్వకుండానే కలెక్టర్లను మార్చడం వల్ల జిల్లాల అభివృద్ధి కుంటుపడిందని వాపోయారు. హైదరాబాద్‌కు గుండెకాయ వంటి రంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే నలుగురు కలెక్టర్లు మారడమే ఇందుకు నిదర్శనమని విమర్శించారు. 'ముఖ్యమంత్రి, మంత్రులకు నచ్చితే ఒకలా.. లేకపోతే మరోలా బదిలీలు చేస్తున్నరు. ఊ అంటే పోస్టింగ్.. ఆ అంటే బదిలీ అన్నట్టుగా సాగుతున్నది' అని మండిపడ్డారు. లగచర్ల ఘటనలో హామీలు ఇచ్చిన వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను, ఆ హామీలు అమలు చేయాల్సి వస్తుందని బదిలీ చేయడం ప్రభుత్వ కక్షసాధింపు ధోరణికి పరాకాష్ట అని నిప్పులు చెరిగారు.

ఐదుసార్లు అధికారుల మార్పు

రేవంత్‌రెడ్డి పాలనలో ఇప్పటివరకు ఐదుసార్లు భారీగా ఉన్నతాధికారుల మార్పులు చేర్పులు జరిగాయని (2024 జనవరి 3, జూన్ 15, అక్టోబర్ 16, 2025 ఏప్రిల్ 27, 2026 ఫిబ్రవరి 25-26) తేదీలు సహా వివరించారు. విభాగాధిపతులు సగటున 6-8 నెలలు కూడా పని చేయడం లేదని చెప్పారు. రాష్ట్రంలో అత్యంత కీలకమైన విద్యుత్తు శాఖలో ఈ రెండేండ్ల కాలంలో ఐదుగురు (ప్రభాకర్‌రావు, రిజ్వీ, సుల్తానియా, రోనాల్డ్ రోస్, నవీన్‌మిట్టల్) అధికారులు మారారని, ఇది ఆ శాఖపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపిందని తెలిపారు. విస్తృతమైన ఈ శాఖను అర్థం చేసుకునేలోపే అధికారులను బదిలీ చేయడంతో ఆ శాఖ అతలాకుతలం కావడమే కాకుండా అవినీతిమయంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యుత్తు సంస్థల సీఎండీగా ప్రభాకర్‌రావు ఒక్కరే ఉన్నారని గుర్తుచేశారు.

# వారి రక్షణకు భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటి?'

ప్రస్తుత యుద్ధ వాతావరణంలో భారతదేశానికి దృఢచిత్తం కలిగిన నేత సారథిగా ఉండాల్సిన అవసరం ఉంది. అయితే ఇక్కడ అమెరికాకు లొంగిపోయిన, రాజీపడిన మోదీ ప్రధానిగా ఉన్నారు' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆక్షేపించారు. భారత వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని ఆయన తాకట్టుపెట్టారని గురువారం 'ఎక్స్'లో ధ్వజమెత్తారు. భారత్‌కు చమురు సరఫరా ప్రమాదంలో పడిందని తెలిపారు. 'మన దిగుమతుల్లో 40 శాతం హోర్ముట్ జలసంధి గుండానే రావాలి. ఎల్‌పీజీ, సీఎన్‌జీ సరఫరా పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది' అని వ్యాఖ్యానించారు. మోదీ ప్రభుత్వం భారత వ్యూహాత్మక, జాతీయ ప్రయోజనాలకు తిలోదకాలిచ్చిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌కు అతిథిగా వచ్చిన ఇరాన్ నౌక.. మనం ఆతిథ్యం ఇచ్చిన 'ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ-2026'లో పాల్గొని ఇంటికి తిరిగి వెళ్తుంటే.. హిందూమహాసముద్ర ప్రాంతంలో టార్పెడోతో పేల్చేశారు. దీనిపై మోదీ మూగవాడిగా ఉండిపోయారు. మన పెరట్లో జరిగిన ఘటనపై స్పందించనప్పుడు.. మహాసాగర్ సిద్ధాంతాలు, హిందూమహాసముద్ర ప్రాంతంలో భారత్ నెట్ సెక్యూరిటీ పవర్‌గా మారుతోందని మాకు ఉపన్యాసాలు ఇవ్వడమెందుకు? హోర్ముజ్ జలసంధి వద్ద 38 భారత వాణిజ్య నౌకలు, 1,100 మంది నావికులు చిక్కుకుని ఉన్నారు. కెప్టెన్ ఆశీ?షకుమార్ సహా భారతీయ నావికులు చనిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. క్రూడ్, చమురు నిల్వలు కేవలం 25 రోజుల వరకే ఉన్నాయని ప్రభుత్వమే చెబుతోంది.ఓపక్క చమురు ధరలు పెరుగుతుంటే.. రష్యా నుంచి చమురు దిగుమతి నిలిపివేయాలన్న డిమాండ్‌కు భారత్ తలొగ్గిన తర్వాత.. ఇంధన భద్రతకు సంబంధించి అత్యవసర ప్రణాళికేంటి? గల్ఫ్ దేశాలకు ఎగుమతయ్యే ఇతర సరుకుల వాణిజ్యం సంగతేంటి? గల్ఫ్ ప్రాంతంలో కోటి మంది భారతీయులు ఉన్నారు. వైద్య విద్యార్థులు సాయం కోరుతూ వీడియో సందేశాలు పెడుతున్నారు. వారి రక్షణకు భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటి?' అని విమర్శించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ తదితరుల హత్యపై మౌనం వీడని మోదీ ప్రభుత్వం.. ఇరాన్ నౌక విధ్వంసంపై స్పందించకపోవడం ఆశ్చర్యం కలిగించడం లేదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. 'మిలాన్ 13వ ఎడిషన్ గత నెల 19 నుంచి 25 వరకు విశాఖపట్నంలో జరిగింది. ఇందులో అమెరికా, ఇరాన్ సహా ఇతర దేశాలకు చెందిన 18 యుద్ధనౌకలు పాల్గొన్నాయి. ఇందులో పాల్గొని విశాఖపట్నం నుంచి స్వదేశానికి తిరిగి వెళ్తున్న ఇరాన్ యుద్ధ నౌకను ఈ నెల 4న శ్రీలంకలోని గాలేకు 40నాటికల్ మైళ్ల దూరాన అమెరికా ముంచేసింది. దీనిపై ఇప్పటి వరకూ కేంద్రం నుంచి స్పందన లేకపోవడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది' అని పేర్కొన్నారు.ఆమె తండ్రి కోదండరామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనపై జ్యుడిషియల్ విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. సచివాలయంలో నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనితలను కలిసి తన గోడు వెళ్లబోసుకున్నారు.

# పశ్చిమాసియా సంక్షోభానికి తక్షణం ముగింపు పలకాలి

అవసరం ఎంతో ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సైనికపరమైన జోక్యం ద్వారా ఏ సమస్యనూ పరిష్కరించలేమని ఆయన చెప్పారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో గురువారం ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఐక్యరాజ్యసమితిలో ప్రధాన విభాగం భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి ఫిన్లాండ్ గట్టి మద్దతు దారుగా ఉంటుందని ఈ సందర్భంగా ఆ దేశాధ్యక్షుడు స్టబ్ తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ, పశ్చిమాసియా సంక్షోభంతో నెలకొన్న ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ చర్చలు జరిపినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం మారిన భౌగోళిక పరిణామాలను ప్రతిఫలించేలా ఐరాసలో సంస్కరణలు చేపట్టాలని స్టబ్ కోరారు. రక్షణ, అంతరిక్షం, సెమీకండక్టర్లు, అరుదైన ఖనిజాలు వంటి రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని చర్చల సందర్భంగా ఇరు దేశాల నేతలు అంగీకరించారు. 'చట్టాలు, దౌత్యం, చర్చలపై భారత్, ఫిన్లాండ్‌లకు విశ్వాసముంది. సైనికపరంగా తలపడటం ద్వారా ఏ సమస్యకూ పరిష్కారం కనుగొనలేమనే విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చాం'అని ప్రధాని మోదీ అనంతరం ఒక ప్రకటనలో తెలిపారు. ఉక్రెయిన్, పశ్చిమాసియా సంక్షోభాలకు తక్షణమే ముగింపు పలకాలి. శాంతియుత పరిస్థితులు నెలకొనాలని ఆకాంక్షించారు. భారత్--యూరప్ దేశాల మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో ఎంతగానో మెరుగుపడ్డాయని తెలిపిన ప్రధాని మోదీ.. ఇది ప్రపంచ స్థిరతకు, అభివృద్ధికి దారితీస్తుందన్నారు. భారత్--ఈయూల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్, ఫిన్లాండ్‌ల మధ్య సంబంధాలను పెంచేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఫిన్లాండ్‌కు చెందిన టెలికం దిగ్గజ సంస్థ నోకియా భారత్‌లో చేపట్టిన వివిధ భారీ ప్రాజెక్టులను ఆయన మెచ్చుకున్నారు. యద్ధంతో సమస్యలు పరిష్కారం కావని చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పశ్చిమాసియా, ఉక్రెయిల్‌లలో యుద్ధాలకు త్వరగా ముగింపు పలకాలని పిలుపునిచ్చారు.శాంతికోసం మేము ప్రయత్నిస్తున్నామని దౌత్యపరమైన చర్యలు మేము నమ్ముతున్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ఇవాళ మోడీ చర్చలు జరిపిన అనంతరం ద్వైపాక్షిక సంబంధాలపై ఇరువురు నేతల జాయింట్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్, ఫిన్లాండ్?ల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందన్నారు.ప్రపంచ సంస్థలను సంస్కరించాల్సిన అవసరం ఉందని పెరుగుతున్న ప్రపంచ సవాళ్లను పరిష్కారించాలని మోడీ ఆకాంక్షించారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడమే ఉమ్మడి నిబద్ధత అన్నారు. ఏఐ నుంచి 6జీ వరకు, క్లీన్ ఎనర్జీ నుంచి క్వాంటం కంప్యూటింగ్ వరకు అనేక హైటెక్ రంగాల్లో పరస్పర సహకారానికి కట్టుబడి ఉన్నామని మోడీ చెప్పారు. డిజిటలైజేషన్, స్థిరత్వంలో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని భారతదేశం-ఫిన్లాండ్ మధ్య సంబంధాలను రూపొందిస్తున్నామన్నారు.

# గ్రామీణ సంస్థలకు కేంద్రం నిధులు విడుదల

అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కిషన్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులలో మూడవ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసిందని, దీని ద్వారా తెలంగాణకు రూ. 387.96 కోట్ల నిధులు విడుదలయ్యాయన్నారు.రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తర్వాత ఇటీవలే ఈ నిధులు విడుదల అయ్యాయని, ఈ నిధులకు సంబంధించిన ఖర్చులకు వినియోగ ధృవీకరణ పత్రాలు (యుటిలైజేషన్ సర్టిఫికెట్స్) కేంద్రానికి సమర్పించిన తర్వాత మిగిలిన రూ. 2000 కోట్ల నిధులు కూడా వెంటనే విడుదల అవుతాయని కిషన్ రెడ్డి చెప్పారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు మరియు స్థానిక సంస్థలకు రూ.11,000 కోట్లకు పైగా నిధులను విడుదల చేసిందని, 2015-16 నుండి 2019-20 వరకు రూ.5,060 కోట్లు విడుదల చేయగా, 2020-21 నుండి 2025-26 వరకు కేటాయింపులు 80 శాతం పెరిగి రూ.9,050 కోట్లకు చేరుకున్నాయని ఆయన తెలిపారు. అందులో రూ.6,051 కోట్ల నిధులు ఈ ఏడాది జనవరికి ముందే విడుదల అయ్యాయని కిషన్ రెడ్డి చెప్పారు.తెలంగాణ ఆర్థిక శాఖ ఈ నిధులను పది పని దినాలలోపు ఆయా గ్రామ పంచాయతీలకు బదిలీ చేయాల, ఆ పని దినాలకు మించి ఏదైనా ఆలస్యం జరిగితే, రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పథకాల కోసం తీసుకున్న మార్కెట్ రుణాలు/రాష్ట్ర అభివృద్ధి రుణాలపై చెల్లిస్తున్న వడ్డీ రేటు ప్రకారం, గ్రామ పంచాయతీలకు కూడా వడ్డీతో కలిపి కేంద్ర నిధులను విడుదల చేయాల్సి ఉంటుందని కిషన్ రెడ్డి చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీ నిధుల వినియోగం కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాను నిర్వహించాలి, దీన్ని పీఎఫ్ఎంఎస్ పోర్టల్‌లో ఒక ప్రత్యేకమైన ఏజెన్సీ కోడ్‌తో నమోదు చేసి పారాదర్శకతతో నిధుల బదిలీ, ఖర్చు, యుటిలైజేషన్ సర్టిఫికెట్స్ సమర్పించాల్సి ఉంటుందని కిషన్ రెడ్డి చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ బ్యాంకు ఖాతాలను అటాచ్ చేసి, కేంద్రం విడుదల చేసిన నిధులను ఇతర కార్యక్రమాల కోసం మళ్లించి గ్రామాలకు అన్యాయం చేసిందని, దీనితో అనేక మంది సర్పంచ్‌లు తమ పదవీకాలంలో అమలు చేసిన పనులకు నిధులు అందకపోవడంతో రాజీనామా చేశారు. కొన్ని చోట్ల, సర్పంచ్‌లు ఆత్మహత్యలకు కూడా పాల్పడిన విషయం తెలంగాణ ప్రజలకు తెలిసిందే అని కిషన్ రెడ్డి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ సంస్థలు/గ్రామీణ స్థానిక సంస్థలకు 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.5,060 కోట్లు విడుదల చేసిందని కిషన్ రెడ్డి చెప్పారు. 15వ ఆర్థిక సంఘం తెలంగాణకు రూ.9,050 కోట్లు నిధులను కేటాయించిందన్నారు. రెండు ఆర్థిక సంఘాల కింద కలిపి రూ.14,110 కోట్లను తెలంగాణకు కేటాయించిందని ఆయన చెప్పారు. 14 వ ఆర్థిక సంఘం లో రూ.5,060 కోట్లు, 15వ ఆర్థిక సంఘం లో రూ. 6,051 కోట్లతో కలిపి రూ.11,111 కోట్లు డిసెంబర్ 31, 2025 నాటికి విడుదల అయ్యాయన్నారు.కేంద్ర మంత్రి అమిత్ షా అభివర్ణించారు. నితీశ్ జాతీయ రాజకీయాల్లోకి తిరిగి రావడాన్ని అమిత్ షా స్వాగతించారు.

అఖండ భూమి

శనివారం 07-03-2026

## పలుకు వివాహ వేడుకలలో పాల్గొని, వధూవరులను ఆశీర్వదించిన గొంగిడి







**ఆలేరు మార్చి 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని తూంకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి మేనల్లుడి వివాహ వేడుకలు శుక్రవారం వరకు జరిగాయి. ఈ వివాహ వేడుకలలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం యాదగిరిగుట్ట మండలంలో పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన మచ్చ సత్యనారాయణ కకుమారుని ఆలేరు పట్టణ కేంద్రంలోని ఇమ్మిడి రామిరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆమె వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ఆత్మకూర్ ఏం, మోటకొండూరు మండలంలోని చాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి బావమరిది వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆత్మకూర్ ఎం మండలంలోని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకులు మహేష్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయపత్ర నాయకులు, కార్యకర్తలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## బదిలీపై వెళ్తున్న, నూతన కలెక్టర్ లను కలిసిన పోరెడ్డి





**ఆలేరు మార్చి 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్గా సమర్థవంతంగా విధులు నిర్వహించి, దేవాదాయ శాఖ కమిషనర్ గా బదిలీపై వెళ్తున్న హనుమంతరావును శుక్రవారం నాడు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రముఖ కవి, అధ్యాపకులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించారు. అనంతరం నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి ని కలిసి తాను రచించిన సాహిత్యాన్ని అందజేశారు....

## రైతాంగానికి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తాం

మార్కెట్ కమిటీ చైర్మన్ విమల హామీ....



**మోత్కూర్ మార్చి 6. (అఖండభూమి న్యూస్):** రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలను సమర్థవంతంగా తీసుకుంటామని మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల హామీ ఇచ్చారు. శు క్రవారంనాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ వివిధ ధాన్యాల విక్రయం కోసం వచ్చే రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మార్కెట్ అభివృద్ధి, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై సవివరంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమ నరసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

## ప్రారంభమైన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక






**ఆలేరు మార్చి 6. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పనులు శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని శివాలయం వీధిలో ప్రారంభం అయింది. మున్సిపల్ కమీషనర్ కె శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 99 రోజుల కార్యక్రమాన్ని అంశాల వారీగా కమీషనర్ ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు వివరించారు. మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్లు పాకాల కోమల్ల మౌనిక హరీష్, యాట శివ, వానరాసి మరియమ్మ మార్క్, బీజని కళ్యాణి మధు, పాశికంటి సంపత్, బొట్ల సంపత్, మల్లెల సరిత శ్రీకాంత్, పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్, జెట్ట నీరజ సిద్ధులు తో పాటు ప్రజలు, నాయకులు పాల్గొన్నారు. శివాలయం వీధిలో మురుగు కాలువలను మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా శు భ్రపరిచారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ, మహిళా కార్పొరేషన్ చైర్మన్





**ఆలేరు మార్చి 6. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదు లోని నాగోల్ లో గల దేవకి కన్వెన్షన్ హాల్లో ముద్దసాని సాగర్ రెడ్డి మధురియా ల పుత్రిక సాహితి రెడ్డి వివాహం ప్రీతం రెడ్డి తో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని బండ్రు శోభారాణి ప్రభాకర్ మర్యాదపూర్వ కలిసి, శుభాకాంక్షలు తెలిపారు....

## వధూవరులను ఆశీర్వదించిన బిక్షమయ్య





**బొమ్మలరామారం మార్చి 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి బంధువు వివాహం శుక్రవారం నాడు జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి తో కలిసి హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

రుణమాఫీ, రైతుబంధు హామీలు అమలు చేయడంలో విఫలం

బీజేపీ జడ్చర్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రం



**జడ్చర్ల. మార్చ్ 6. అఖండ భూమి న్యూస్ :** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ జడ్చర్ల పట్టణ శాఖ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని ఘనంగా హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఆ హామీని నెరవేర్చలేకపోయిందని వారు ఆరోపించారు. దీంతో రాష్ట్రంలోని రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర రైతాంగానికి ఎంతో కీలకమైన రైతుబంధు పథకం విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని విమర్శించారు. రైతులకు ప్రతి సీజన్‌లో ఆర్థికంగా అండగా నిలిచే ఈ పథకాన్ని ఇప్పటివరకు విడుదల చేయకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులు సాగు పనులకు అవసరమైన పెట్టుబడులు సమకూర్చుకోవడంలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. వెంటనే రైతుబంధు నిధులను విడుదల చేసి రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కూడా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ నాయకులు విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే అన్ని హామీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ జడ్చర్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయంలో సంబంధిత అధికారికి వినతిపత్రం అందజేశారు. రైతులకు వెంటనే రైతుబంధు నిధులను విడుదల చేయాలని, రాష్ట్రంలోని రైతులందరికీ పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ఎంబి బాలకృష్ణ, పట్టణ బీజేపీ అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్, అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు స్వాముల నర్సింలు, నాగరాజు, కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బుక్క నవీన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొంగలి శ్రీకాంత్, ఎస్సీ పట్టణ అధ్యక్షుడు జగదీష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు పిట్టల నరేష్, కిసాన్ మోర్చా నాయకులు మురళీకృష్ణ, గుండప్ప గణేష్, దోజర్ శివ, అంజలి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మద్యం మత్తులో మందుబాబులు వీరంగం

ఫుల్లుగా మద్యం సేవించి డ్రైవ్ చేస్తూ, ద్విచక్ర వాహనాన్ని ఢీ....



**చిట్యాల మార్చి 6. (అఖండభూమి న్యూస్):** పీకలదాకా మద్యం సేవించడమే కాకుండా, వాహనాన్ని నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని హిందీ కొట్టిన మద్యం బాబులు. ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడమే కాకుండా ఎందుకు చేశావని ప్రశ్నించినందుకు ఇనుప రాడ్లతో, కర్రలతో తిరగబడి దాడి చేశారు. మందుబాబుల వీరంగంతో జాతీయ రహదారిపై అర గంటకు పైగా ఉద్రిక్తత నెలకొంది. నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి శివారులో గల హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి కారు ఢీకొట్టింది. ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ కు వెళ్తున్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి శివారు వద్ద ద్విచక్ర వాహనాన్ని వేగంగా దూసుకు వచ్చిన కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఉన్న ఇద్దరు యువకులు కింద పడిపోయారు. ఎందుకు ఢీ కొట్టారని కారులోని యువకులను ప్రశ్నించారు. దీంతో మద్యం మత్తులో ఉన్న నలుగురు మందుబాబులు కారులోని కర్రలు, రాడ్ లతో ఇద్దరు యువకులపై విచక్షణారహితంగా దాడి చేశారు. దూరంగా ఉన్న గుండ్రాంపల్లి వాసులు ఈ గొడవను గమనించి, పరిగెత్తుకుంటూ అక్కడికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న నలుగురు మందుబాబులను నిలదీసిన గ్రామస్తులపై దాడికి తెగబడ్డారు. కారులోని కర్రలు, రాడ్లతో స్థానికులపై వీరంగం సృష్టించారు. ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ స్థానికులపై యదేచ్ఛగా దాడి చేశారు. స్థానికులపై మందుబాబుల వీరంగాన్ని గమనించిన మరికొందరు గ్రామస్తులు అక్కడికి చేరుకోవడంతో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై దాదాపు అర గంటకు పైగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గుండ్రాంపల్లి వాసులు పెద్ద సంఖ్యలో రావడంతో మందుబాబులు కారులో పరారయ్యారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పంతంగి టోల్ ప్లాజా వద్ద సిసి కెమెరాల సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.....

# షాద్ నగర్ లో ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి ఏఐఎస్ఎఫ్ ఆకాష్ నాయక్ డిమాండ్

మండల విద్యాధికారి (వీజూ) కి వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు.

ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్



**జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** రానున్న విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చకుండా,నిబంధనను అతిక్రమించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఫరూఖ్‌నగర్ మండల సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం మండల విద్యాధికారి గారికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ.. మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, పాఠశాల ప్రాంగణాల్లోనే బుక్స్, యూనిఫార్మ్ విక్రయిస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా వేధిస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం వీటి అమ్మకాలను నిషేధించినా, ఫరూఖ్‌నగర్ మండలంలో తనిఖీలు లేకపోవడం వల్లే యాజమాన్యాలు రెచ్చిపోతున్నాయని ఆరోపించారు.

**ఏఐఎస్ఎఫ్ ప్రధాన డిమాండ్లు:**

పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫార్మ్ విక్రయాలను తక్షణమే నిలిపివేయాలి.

అనుమతి లేకుండా అడ్డగోలుగా పెంచిన ఫీజులను నియంత్రించాలి.

నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి.

విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు చేపట్టాలి.

ఫీజుల నియంత్రణపై అధికారులు కఠినంగా వ్యవహరించకపోతే, విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అరుణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల యజ్ఞాన్ని విజయవంతం చేయాలి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 6 (అఖండ భూమి న్యూస్);** జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఆద్వర్యం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం శుక్రవారం ఉమ్మడి జిల్లా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధికారులతో నిజామాబాద్ కలెక్టరేట్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంత్రి సీతక్క కు ×ణాజ చేరుకున్న సందర్భంగా పూల మొక్క అందించి స్వాగతం పలికారు. జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' లో 99 రోజుల పాటు జిల్లా యంత్రాంగం ఒక యజ్ఞం లా చేపట్టి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు యుద్ధప్రాతిపదికన ఆయా శాఖల సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి అందించాలని అన్నారు.

ఈ 99–రోజుల కార్యాచరణ ప్రణాళిక 10 ప్రధాన అంశాలతో (థీమ్స్)

1. పరిసరాల పరిశుభ్రత మరియు ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ పరిష్కరణ
2. ఆరోగ్యం
3. సురక్షితంగా చేరుకోండి (ూతీతీఅజవ ాూశ్రీఅజవ)
4. సంక్షేమం
5. పిల్లల భద్రత మరియు రక్షణ మరియు డ్రగ్స్కు నో
6. రైతులు (వ్యవసాయం)
7. విద్య
8. యువత మరియు క్రీడలు
9. మహిళలు
10 పర్యావరణం

పది థీమ్ ల పై దృష్టి సారించాలని

99 రోజుల యాక్షన్ ప్లాన్

తయారుచేసి ప్రతి రోజు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను జిల్లా ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో జిల్లాలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంను ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ ప్రణాళికను అమలు చేయాలని అన్ని శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు గ్రామ స్థాయి నుంచి మండలస్థాయి, జిల్లా స్థాయి. రాష్ట్ర స్థాయి వరకు షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలను నిర్వహించి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని , వచ్చే 99 రోజులు అత్యంత కీలకం అని అన్నారు. ఈ కార్య క్రమాన్ని పక్కాగా అమలు చేసి ఈ 99 రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ తో పాటు అన్ని విభాగాలు, సాంకేతిక సంస్కరణలు తేవాలి పరిపాలనలో అధునాతన సాంకేతిక నైపుణ్యాలు రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పౌరులకు అవసరమైన సేవలన్నింటినీ మరింత సులభతరం చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నుంచే ఆన్ లైన్ ద్వారానే అన్ని సేవలు పొందేలా సాంకేతిక సంస్కరణలు తీసుకురావాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని ఆఫీసుల్లో పారిశుద్ధ్యం, డ్రైవ్ నిర్వహించాలి. 99 రోజుల కార్య క్రమ పురోగతిని వ్యక్తిగతంగా పరిశీ లిస్తా. క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తా.. అధికారుల పనితీరు లోపాలను సహించనని హెచ్చరించా రు. ఐఏఎస్ అధికారులే ప్రభుత్వానికి వెన్నెముక అని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం... అమల్లోకి తెచ్చిన ప్రతి పాలసీ విజయం మీపైనే ఉంటాయన్నారు. యాక్షన్ ప్లాన్

99 రోజుల ప్రణాళిక – ముఖ్య తేదీలు

మార్చి 12: సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు శిక్షణ గ్రామ సభలో ఇందిరమ్మ ఇల్లు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, మహాలక్ష్మి, రుణమాఫీ లబ్దిదారులు, తదితర వాటిని నిర్వహించాలని అన్నారు.

ఏప్రిల్ 2: గ్రామ పంచాయితీ స్థాయి

ఏప్రిల్ 16: మండల స్థాయి

మే 2: నియోజకవర్గ స్థాయి

మే 22: జిల్లా స్థాయి

జూన్ 2: రాష్ట్ర స్థాయి

కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నిర్వహించతలపెట్టిన అభివృద్ధి పథకాలు అమలు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులను ,శంకుస్థాపనలు, ,గృహ ప్రవేశాలు, తదితర అభివృద్ధి పనులను చేపట్టి జిల్లాను మొదటి దశలో ఉంచాలని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, , అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## షాద్‌నగర్ చౌరస్తా విస్తరణకు చర్యలు తీసుకోవాలి

బూర్గుల సంతలో ఆర్ఎన్ రాము



**రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** బూర్గుల గ్రామంలో గురువారం ప్రారంభించిన సంతలో ఆర్ఎన్ రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంత నిర్వాహకులు, గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి ఉప సర్పంచ్ శివ లీల రాజేందర్, వార్డు సభ్యులు,ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్ఎన్ రాము మాట్లాడుతూ.. షాద్‌నగర్ చౌరస్తా వద్ద తరచూ జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల గ్రామాల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు షాద్‌నగర్ చౌరస్తాను విస్తరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బూర్గుల సంతకు పరిసర గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి కొనుగోళ్లు చేస్తున్నారని ఆయన తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన క్యామ



**ఆలేరు మార్చి 6.(అఖండభూమి న్యూస్):** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలోని పలువురి వివాహాలు వేరువేరు ప్రాంతాలలో జరిగాయి. ఈ వివాహ వేడుకలలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నూతన వధువరులు సాహిత్య – మహేష్ గౌడ్, సాయి కుమార్ – క్రితిక, మనోహర్ – హాసిని, స్నేహ – తరుణ్ రెడ్డిలకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పత్ర నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

శనివారం 07-03-2026

# ప్రజా పాలనలో పతుల పాలన..?

-సతులకు బదులుగా-పతులతో ప్రమాణం చేయించిన కమిషనర్..?

-10:30 గంటలకు ప్రమాణ కార్యక్రమం అని చెప్పి - 9:30 గంటలకు ముగించేశారు..?

-కమిషనర్ పై కౌన్సిలర్ల ఆగ్రహం..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 6 నుండి జూన్ 12 వరకు అధికారికంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా మొదటి రోజు కౌన్సిలర్లతోపాటు కార్యాలయం సిబ్బంది తో ప్రమాణం చేయించాలని మున్సిపల్ కమిషనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వింత ఏమిటంటే అధికారికంగా నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులు మాత్రమే హాజరు కావలసి ఉన్న ప్రభుత్వ గైడ్లైన్స్ కు విరుద్ధంగా ఆర్మూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం



సతులకు బదులుగా మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు

దగ్గరుండి పతులతో ప్రమాణం చేయించడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ప్రభుత్వ అధికారి అయి ఉండి ఈ విషయం గమనించలేదంటే ఎవరైనా నమ్ముతారా..? ఇక ముందు కూడా అధికారికంగా ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలకు పతులే హాజరవుతారేమో చూడాల్సిందే.

**చెప్పింది 10:30 కు-ప్రమాణం చేయించింది 9:30 కు**

ప్రజా పాలన ప్రగతి కార్యాచరణ లో భాగంగా శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ప్రమాణ కార్యక్రమం ఉంటుందని కౌన్సిలర్లకు సమాచారాన్ని ఇచ్చి కమిషనర్ 9:30 గంటలకు ప్రమాణ కార్యక్రమం పూర్తి చేయడంపై కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు సమయపాలన పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం ఎందుకు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కమిషనర్ను ప్రశ్నించేందుకు ప్రయత్నించారు. కమిషనర్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాడని తెలియడంతో రుస రుసలాడుతూ వెళ్లిపోయారు.

# ఐదేళ్లలో మహబూబ్‌నగర్ నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, మార్చ్ 6. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్‌నగర్ నగరాన్ని వచ్చే ఐదేళ్లలో అద్భుతంగా అభివృద్ధి చేసి ప్రజలకు ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నగరంలోని 31వ డివిజన్ గణేష్‌నగర్‌లో నిర్వహించిన ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు, స్థానిక ప్రజలకు కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 99 రోజులపాటు ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలోని 60 డివిజన్లు తమ బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజలు తమను ఎమ్మెల్యేగా గెలిపించడమే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి తమపై విశ్వాసం ఉంచారని గుర్తుచేశారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. నగర అభివృద్ధి కోసం పలు కీలక పనులకు త్వరలోనే శంకుస్థాపనలు



చేపట్టనున్నట్లు వెల్లడించారు. నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రూ.220 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం ప్రభుత్వం రూ.603 కోట్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. త్వరలో ప్రతి డివిజన్ అభివృద్ధి పనుల కోసం రూ.50 లక్షల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. గణేష్‌నగర్‌లో నూతనంగా



నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పట్టణ మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, కార్పొరేటర్లు బింగి వెన్నెల రఘు, సీబీ శ్రీపూజి, తిరుమల వెంకటేష్, రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, రమేష్, ఈశ్వరయ్య, యాదగిరి, శ్రీను నాయక్, తాహేర్, మేగ్యా నాయక్, నాయకులు మైత్రి యాదయ్య, లీడర్ రఘు, అక్బర్, శ్రావణ్ కుమార్, శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం “2కె రన్”

కొడంగల్‌లో భారీ అవగాహన ర్యాలీ

జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**కొడంగల్, మార్చి 6 . అఖండ భూమి న్యూస్ :** డ్రగ్స్ అనే సామాజిక వ్యాధిని సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో పోలీసులు, విద్యార్థులు, యువత కలసి ముందుకు రావాల్సిన అవసరం ఉందని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా “పిల్లల భద్రత -- డ్రగ్స్ కు అడ్డుకట్ట” అనే ఐదవ అంశంపై కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో “డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం 2కె రన్” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఈగిల్ టీం డైరెక్టర్ సందీప్ శ్యాండిల్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జెండా ఊపి ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువజనులు, పోలీస్ సిబ్బంది పాల్గొని డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. “సే నో టు డ్రగ్స్”, “డ్రగ్ ఫ్రీ తెలంగాణ” వంటి నినాదాలతో యువత ఉత్సాహంగా పరుగులు తీసింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి




భారతదేశ భవిష్యత్తని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు తమ సమయాన్ని క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యక్రమాల వైపు మళ్లించుకోవాలని సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థి దశ నుంచే పూర్తి అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ నియంత్రణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగిల్ టీం విభాగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ వ్యాపారంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, యువత భవిష్యత్తును కాపాడటమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళలు విద్య, ఉద్యోగాలు, క్రీడలు తదితర రంగాల్లో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ అవగాహన కార్యక్రమం కేవలం కొడంగల్‌కే పరిమితం కాకుండా వికారాబాద్ జిల్లాలోని 20 పోలీస్ స్టేషన్ల పరిధిలోని 76 గ్రామాల్లో విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అవగాహన ర్యాలీలు, సమావేశాలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో డ్రగ్స్‌పై చైతన్యం తీసుకొస్తున్నామని వెల్లడించారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ -- ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని




సూచించారు. విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ నడుం బిగించి “డ్రగ్స్ రహిత తెలంగాణ” లక్ష్యాన్ని సాధించేందుకు కలిసి పనిచేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈగిల్ టీం అదనపు ఎస్పీ కృష్ణమూర్తి, జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, పరిగి ఉప పోలీస్ అధికారి శ్రీనివాస్, డీటీసీ ఉప పోలీస్ అధికారి శ్రీనివాసులు, ఏఆర్ ఉప పోలీస్ అధికారి వీరేష్, కొడంగల్ ఎమ్మార్వో రాంబాబు, మండల అభివృద్ధి అధికారి ఉష అరి, విద్యా శాఖ అధికారి రాం రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ ప్రశాంత్, మునిసిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఈగిల్ టీం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికారాబాద్ మున్సిపాలిటీలో ప్రజా పాలనకు శ్రీకారం

పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం -- 99 రోజుల ప్రణాళికతో ముందుకు

వార్డు వార్డులో శుభ్రత కార్యక్రమాలు చేపడతాం : మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి


**వికారాబాద్, మార్చి 6. అఖండ భూమి న్యూస్ :** పట్టణ అభివృద్ధి, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ వికారాబాద్ మున్సిపాలిటీలో ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా పరిపాలన కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీల్లో 99 రోజుల ప్రణాళికతో చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాన్ని వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ శాసనసభాపతి మరియు వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్



సూచనలు, అలాగే వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పట్టణంలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా పట్టణంలోని ప్రతి వార్డులో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని అనంతగిరిపల్లి వార్డు నెంబర్ 10లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి చెత్త తొలగింపు పనులను ప్రారంభించారు. పట్టణాన్ని శుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని వైస్ చైర్మన్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని, అందుకే ప్రతి వార్డులో ప్రజల భాగస్వామ్యంతో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, వార్డు అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని నాయకులు కోరారు.

# తెలంగాణ లో పెరిగిన ఎండలు

ఆరెంజ్ అలర్ట్ జారీ....




**హైదరాబాద్ మార్చి 6. (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మార్చి రెండో వారంలోనే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ రాష్ట్రంలోని ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. నల్లగొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ములుగు, భూపాలపల్లి జిల్లాలలో 40 శాతం డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. మిగిలిన 27 జిల్లాలలో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది....

# నూతన వధూవరులను ఆశీర్వదించిన : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...!





**చౌటుప్పల్ మండలం మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం లోని జయ కన్వెన్షన్ హాలులో శుక్రవారం జరిగిన నల్లగొండ జిల్లా చండూరు మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాపిడి రాములు కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..

# యుద్ధ ప్రాతిపదికన అపరిస్కృత సమస్యల పరిష్కారం కోసం చర్యలు

మున్సిపల్ ఛైర్మన్ బాలమణి...





**ఆలేరు మార్చి 6. (అఖండభూమి న్యూస్);** గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలో అపరిస్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నట్లు ఆలేరు మున్సిపల్ ఛైర్మన్ బీజని బాలమణి భాస్కర్ అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 7 వ వార్డు పరిధిలోని వివిధ మురుగు కాలువలలో మురుగునీరు నిలిచిపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించి, మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు, రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు. పట్టణంలోని నిర్దేశిత ప్రాంతాలలో మాత్రమే చెత్తను వేయాలని ప్రజలకు సూచించారు, ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ అంగిడి ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు మార్క మరియమ్మ మార్క్, యాట శివ, బీజని కళ్యాణి మధు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

99 రోజుల కార్యాచరణ కార్యక్రమం షురూ






**బెల్లంపల్లి మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న ప్రజాపాలనా -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో 10రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమములో భాగంగా శుక్రవారం బెల్లంపల్లి పురపాలక సంఘ కార్యాలయములో ఛైర్పర్సన్,వైస్ ఛైర్పర్సన్ అలాగే కౌన్సిల్ సభ్యుల చేతుల మీదుగా ప్రారభించడమైనది.ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ... ప్రజా పాలనా -ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 10రోజులు ఉంటుందని రోజుకు కొన్ని వార్డులను ఎన్నుకొవడం జరుగుతుందన్నారు.ఈరోజు మొదటి రోజున 1వ వార్డు,07వ వార్డ్,25వ వార్డ్ లలో సానిటేషన్,స్పెషల్ డ్రైవ్ నిర్వహించి,పారిశుద్ధ్య పనులను ప్రారభించారు.ఈ కార్యక్రమములో చైర్ పర్సన్ దావా స్వాతి రమేష్,కమీషనర్ జె,సంపత్, వైస్ చైర్మెన్ రాగంశెట్టి సత్యనారయణ,అలాగే కౌన్సిల్ సభ్యులు నాయకులు,మునిసిపల్ సిబ్బంది,మెప్మ సిబ్బంది సానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌కు మర్యాదపూర్వక భేటీ డిప్యూటీ మేయర్ ఎంఎస్ఆర్ సన్మానం

**మహబూబ్‌నగర్, మార్చ్ 6. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్‌నగర్ నగర అభివృద్ధి మరియు ప్రజా సేవలపై చర్చించేందుకు మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి (ఎంఎస్ఆర్) జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీ సందర్భంగా డిప్యూటీ మేయర్ కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధి, ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ నగర అభివృద్ధికి జిల్లా పరిపాలన పూర్తి సహకారం అందిస్తోందని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. అలాగే జిల్లా ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మరియు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియలను కూడా డిప్యూటీ మేయర్ ఎంఎస్ఆర్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో కొనసాగింది. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన : నల్లగొండ డిసిసి అధ్యక్షులు...!



**చండూరు మండలం మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం కొండాపురం గ్రామం బంధు మిత్రుడు కోడి రమేష్ కూతురు విద్య తేజస్విని వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత..ఈ కార్యక్రమంలో వారితో పాటు పలు నాయకులు,కార్యకర్తలు, మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు..

# కొత్త కలెక్టర్‌కు మర్యాదపూర్వక భేటీ

పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి







**మహబూబ్‌నగర్, మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కుష్బూ గుప్తాను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధి దిశగా సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావడం, ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు కావడం వంటి అంశాలపై కూడా ఎమ్మెల్యే కలెక్టర్‌తో స్వల్పంగా చర్చించినట్లు తెలిసింది. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, జిల్లా అభివృద్ధి కోసం అధికారులు--ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాలో ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు తాను కృషి చేస్తానని కలెక్టర్ కుష్బూ గుప్తా తెలిపారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని వేగంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మేయర్ గుమాల మమత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**బొమ్మలరామారం మార్చి 6. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేని పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ప్రజా ప్రతినిధులు పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి, పరిశుభ్రత కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ, పారిశుద్ధ్య పనులపై పలు సూచనలు చేశారు. ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీరు అందించేందుకు ట్యాంకులలో క్లోరినేషన్ చేపట్టాలని తెలిపారు. గ్రామంలోని వాటర్ ట్యాంకులను ప్రతి నెల శుభ్రం చేయాలని చెప్పారు. ప్రస్తుత మాసంలో గ్రామంలో ఇంటి పనులను సకాలంలో వసూలు చేసి, గ్రామ అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు, హౌసింగ్ పిడి, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ బట్కిరి జ్యోతి బీరప్ప, తదితరులు పాల్గొన్నారు..

# కబ్జాలు జరుగుతున్నా కానరాని అధికారులు

## ముస్సిపల్ మ్యానేజర్ కీ వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ ఐ సీనియర్ నాయకులు కోలిపాక శ్రీనివాస్





**బెల్లంపల్లి మార్చి 06(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిపట్టణంలో దర్జాగా చేస్తున్న అక్రమాలపై శుక్రవారం ముస్సిపల్ మేనేజర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.బెల్లంపల్లి పట్టణములోని 18వ వార్డ్ కాంట్రాక్ట్ బస్తీలో డా!రాజారావు లైన్,రవీంద్ర ఫోటో స్టూడియోలైన్, పద్మశాలి కాలనీలైన్,భాస్కర్ డ్రెసెస్ లైన్,రామటాకీస్ లైన్,అలాగే ముందుగల ప్రధానరహదారులు కబ్జా వల్ల కనీసం ఆటోలు రాకుండా అవడం మా18వ వార్డ్ కాంట్రాక్ట్ బస్తీలోఎవరికి ఐన సీరియస్ గా ఉంటే ద్విచక్ర వాహనాలు రాకుండా అనధికారి కరవ్యాపారలవల్ల అకాలమరణం పై 2024న బెల్లంపల్లి పట్టణఅభివృద్ధి కమిటీ ద్వారా ద్విచక్రవాహనాలుపై వందలాది యువత జిల్లాకలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఈఅక్రమాలపై ఇచ్చిన విజ్ఞప్తి దాదాపు2 ఏళ్లసమయం గడవబోతున్న కూడా మా వార్డ్ సమస్యలు పరిష్కారం కాకపోవటంపై బెల్లంపల్లి సీనియర్ కాంగ్రెస్ ఐ పార్టీ బిసి నాయకులు కొలిపాక శ్రీనివాస్ శుక్రవారం బెల్లంపల్లి ముస్సిపల్ కార్యాలయంలోని మేనేజర్ మజహర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.నేటినుంచి ప్రజాపాలనలో బెల్లంపల్లిలో అక్రమకట్టడం కూల్చివేతకి ముఖ్యంగా ఆంధ్రబ్యాంక్ నుంచి ఎస్ బీ ఐ వరకు గల అండర్ డ్రైనేజీ నిండి పోయి సుమారుగా 5 యేళ్ళు గడుస్తున్న ఇప్పటివరకు బెల్లంపల్లి ముస్సిపాల్టీ డిపార్ట్మెంట్ పట్టించుకోక పోవటం పై తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ముస్సిపల్ చీఫ్ సెక్రటరీ కి లేఖ పంపుతు బెల్లంపల్లి మెయిన్ రోడ్డు పైన పాదా చారులమార్గంకై ముస్సిపల్ శాఖఆదేశాలు ఇవ్వాలని కొలిపాక శ్రీనివాస్ కోరినట్లు గా ఒక ప్రకటనలో తెలియజేశారు...

# మార్చ్ 24, 25 తేదీలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మూడో మహాసభలు జయప్రదం చేయండి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు..

## ముఖ్య అతిథులుగా ప్రజా కవి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 26 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లాలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ మహాసభలను మార్చి 24 25 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు ఈ మహాసభలకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములుగారు సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , ప్రజా కవి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న హాజరవుతున్నట్లు తెలిపారు కామారెడ్డి జిల్లాలో నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ విజయాలు సాధించిన చరిత్ర ఉందని ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఇళ్ల స్థలాలు సాగు భూములు, పోడు భూములు రైతుల కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈసందర్భంగా జరిగే ఈ జిల్లా మహాసభలను జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

# గోటితో ఒలిచిన కోటి తాళంబ్రాలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు



**బెల్లంపల్లి మార్చి 06అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి సందర్భగా బెల్లంపల్లి మహిళభక్తులు వడ్లు సేకరించి గోటితో ఓలిసిన కోటి తాళంబ్రాలను రానున్న భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం కొరకు తీసుకెళ్లడం జరిగింది. భద్రాచల ఆలయ ఏవో దామోదర్ ఐఏఎస్.మన బెల్లంపల్లి మహిళలు గోటితో ఒలిసిన కోటి తలంబ్రాల కార్యక్రమానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఇచ్చి సంకల్పం చేసిన తలంబ్రాల కొరకు మనకి అప్పజెప్పడం జరిగిందనీ,అలాగే ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న తాంద్ర స్రవంతి రామకృష్ణ దంపతులను సన్మానించడం జరిగింది.ఇది మన బెల్లంపల్లి శ్రీరామచంద్ర మూర్తి భక్తులకు భద్రాచల రామయ్య ఇచ్చిన అవకాశంగా భావిస్తున్నామన్నామని తెలిపారు...

# అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి అండగా నిలిచిన బీర్ల ఫౌండేషన్



**యాదగిరిగుట్ట మార్చి 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వెలమజాల గ్రామానికి చెందిన శ్రీకాంత్ కుమార్తె అవంతిక అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత చిన్నారి కి ధనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజల కష్టసుఖాలలో భాగస్వామ్యం అయ్యేందుకే బీర్ల ఫౌండేషన్ను ఏర్పాటు చేశామని తెలిపారు....

# రాష్ట్ర సాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మాదరి ప్రణవ్ ఎంపిక

## -విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి..

## -సెయింట్ పాల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎనోక్ పాల్..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం మామిడిపల్లిలోని సెయింట్ పాల్ స్కూల్లో చదువుతున్న జక్రాన్ పల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన 7వ తరగతి విద్యార్థి మాధరి ప్రణవ్ మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురు జడ్పీహెచ్ఎస్ లో ఈనెల 7 నుండి 9 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి 69వ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు సెయింట్ పాల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎనోక్ పాల్ శుక్రవారం తెలిపారు. మాదరి ప్రణవ్ కు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. తండ్రి మాదరి స్వామి (హోంగార్డ్) కు అభినందనలు తెలిపారు.

# నేడు కుమ్మరి పుట్టులో టిడిపి సమావేశం

## మండల టిడిపి ప్రధాన కార్యదర్శి "తోట దొరబాబు "



**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** నేడు జిల్లా కేంద్రమైన పాడేరు పరిధిలో ఉన్న కుమ్మరి పుట్టు లో తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి అధ్యక్షతన వీక్ బూతులకు సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు తెలిపారు. శుక్రవారం దొరబాబు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు బూత్ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జిలు నామినేటెడ్ పదవుల్లో ఉన్న డైరెక్టర్లు వివిధ చైర్మన్లు అనుబంధ కమిటీల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు

# రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ మార్కాపురం జిల్లా అధ్యక్షులుగా గొట్టిముక్కల యోహాన్ నియామకం



**యర్రగొండపాలెం,మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గంలోని త్రిపురాంతకం మండలం అంబేద్కర్ నగర్ కు చెందిన నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే యువ నాయకులు గొట్టిముక్కల యోహాన్ ని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు మేడా శ్రీనివాసరావు మార్కాపురం జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసి పార్టీలో ఆహ్వానించి గుంటూరులోని పార్టీ ఆఫీసులో నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం విలేకర్లు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో యోహాన్ మాట్లాడుతూ తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయనని పశ్చిమ ప్రకాశం జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తన మీద నమ్మకం ఉంచి ఈ కీలక పదవిని అప్పగించిన పంగులూరి బుచ్చిబాబుకి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమములో పలువురు యువకులు పాల్గొన్నారు.

# చింతల అగ్రహారం గ్రామంలో త్రాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ శంకుస్థాపన



**యర్రగొండపాలెం మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గంలోని చింతల అగ్రహారం గ్రామంలో శుక్రవారం నాడు జల్ జీవన్ మిషన్ (హర్ ఘర్ జల్) పథకం ద్వారా మార్కాపురం జిల్లాలోని ప్రకాశం పశ్చిమ ప్రాంతానికి ?1290 కోట్ల వ్యయంతో అమలు అవుతున్న త్రాగునీటి సరఫరా ప్రాజెక్ట్లో భాగంగా దోర్నాల మండలం,చింతల అగ్రహారం గ్రామంలో 14 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న ఓవర్ హెడ్ ట్యాంక్కు యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు.అదేవిధంగా ఇటీవల జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చింతల అగ్రహారం ఎస్సీ పాలెం గ్రామస్తులు త్రాగునీటి సమస్యను వివరించి బోరు మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించిన గూడూరి ఎరిక్షన్ బాబు ఎస్సీ పాలెంకు బోరు మంజూరు చేసి,బోరు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దోర్నాల మండల డెవలప్మెంట్ అధికారి,ఆర్ డబ్ల్యు ఎస్ డిఈ,ఏఈ,దోర్నాల మండలం టిడిపి అధ్యక్షులు షేక్ మాబు,మండల సీనియర్ నాయకులు,చింతల అగ్రహారం గ్రామ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రజాదర్బార్




**యర్రగొండపాలెం, మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం నాడు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజల సమస్యలపై ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు,మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు ఎమ్మెల్యే భరోసా

## 40 వేలు ఆర్థిక సహాయం అందజేసిన తాటిపర్తి.



**యర్రగొండపాలెం, మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల ట్రాక్టర్ యాక్సిడెంట్ లో గాయాల పాలై చికిత్స అనంతరం యర్రగొండపాలెం ఇజ్రాయెల్ పేటలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ కార్యకర్త దేశావత్ మంత్రు నాయక్ ని యర్రగొండపాలెం నియోజకవర్గ వైకాపా శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పరామర్శించి వారి కుటుంబానికి భరోసాగా 40వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# తీవ్రంగా పెరిగిన ఎండలు, తాగు జాగ్రత్తలు పాటించండి. తహసీల్దార్ మంజునాథరెడ్డి.



**యర్రగొండపాలెం, మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుతం రాష్ట్రంలో ఎండలు తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యర్రగొండపాలెం మండల తహసీల్దార్ మంజునాథరెడ్డి అన్నారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని,వ్యాపారస్తులు,దుకాణదారులు ప్రజల కోసం తప్పనిసరిగా తమ దుకాణాల ముందు ఉచిత మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.


# మహిళా సాధికారత వారోత్సవాల సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్.



**జి.మాడుగుల, మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల: మహిళా సాధికారత వారోత్సవాల సందర్భంగా జి.మాడుగుల పోలీస్ స్టేషన్లో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్సై సాయిరాం పడాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను పోలీస్ స్టేషన్కు ఆహ్వానించి అక్కడి విధులు, పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందనే విషయాలను వివరించారు. పోలీస్ స్టేషన్లో నిర్వహించే వివిధ కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రత్యేకంగా ఆయుధాల ప్రదర్శన ఏర్పాటు చేసి, ఏపీఎస్పీ (ఉూరూ) బృందం ఆయుధాల వినియోగం, వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించింది. ఈ సందర్భంగా పోలీసులు నిర్వహించే విధులు, ప్రజల భద్రత కోసం తీసుకునే చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్

## చల్లాపల్లి విజయరాజు నియామకం




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐడుగు కృష్ణ మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం లోని చందోలు పెద్ద హరిజనవాడ గ్రామం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కు చెందిన చల్లాపల్లి విజయరాజు(ఎంపీటీసీ)ను బాపట్ల వైసీపీ సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా బాపట్ల వైసీపీ సమన్వయకర్త మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆదేశాలతో చల్లాపల్లి విజయరాజు పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ పార్టీ ఎదుగుదలకు ముఖ్య భూమిక పాత్రను పోషిస్తూ మండల సర్వసభ్య సమావేశాల్లో అధికారులను నిలదీస్తూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకున్న ఒక యువ డేరింగ్ అండ్ డాషింగ్ నాయకుడిగా అందరి ఆదరణ అభిమానాలు సంపాదించుకున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి బాపట్ల జిల్లా వైసీపీ సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాచల్లాపల్లి విజయరాజు నియమిస్తూ ఉత్తరాలను జారీ చేస్తూ నియమించారు ఈ సందర్భంగా చల్లపల్లి విజయరాజు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం ఎప్పుడు పనిచేస్తానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉంటానని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి కి వైసీపీ నాయకులకు కార్యకర్తలకు గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

# మాచవరంలో ప్రమాద భరితంగా ఆటో ప్రయాణం. పట్టించుకోని అధికారులు



**మాచవరం మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని పలు గ్రామాల ఆటోలు పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాద భరితంగా ప్రయాణాలు కొనసాగిస్తున్నారు మండలంలోని వివిధ గ్రామాల్లో 14 నుండి 20 మంది వరకు వ్యవసాయ కూలీలతో నిత్యం ఈ ఆటోలు పిడుగురాళ్ల తుమ్మలచెరువు దాచేపల్లి ప్రాంతాలకు కూలీలతో వెళ్తున్నారు అయితే నిబంధనల ప్రకారం ఆటోలో నలుగురు లేదా ఆరుగురుకు మించి ఎక్కకూడదని ప్రస్తుతం మాచవరం నుంచి సుమారు 8 మందితో ఆటో ప్రతిరోజు పిడుగురాళ్ల వెళ్తున్నాయని ఈ వ్యవసాయ కూలీలు అయితే మాత్రం సుమారు 20 మంది దాకా ఆటోలో ఒకరి మీద ఒకరు కూర్చోబెట్టి ఈ ప్రయాణాలు సాగిస్తున్నారు ఇటీవల గంగిరెడ్డిపాలెం గ్రామంలో వ్యవసాయ కూలీలతో వెళుతున్న ఆటో తిరగబట్టంతో ఒకరు మృతి చెందారు అయినా సరే పోలీస్ అధికారులు ఆటో వాళ్ళను చూసి చున్నట్లు వదిలేయడంతో వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు ప్రతిరోజు ఈ ఆటోలు స్థానిక పోలీస్ స్టేషన్ మీదగాని వెళుతుంటాయని ఆయన ఎవరూ పట్టించుకోవటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పోలీస్ అధికారులు చొరవ తీసుకొని ఆటోల ప్రమాదాలు తగ్గించాలని పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని కోరుతున్నారు

# విద్యార్థులు విద్యలో రాణిస్తూ మంచి పౌరులుగా ఎదగాలి

## కొయ్యూరు పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్

## కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ





**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ సమాజానికి మంచి చేసే పౌరులుగా ఎదగాలని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ విద్యార్థులకు పిలుపునిచ్చారు శుక్రవారం మహిళా సాధికారిక వారోత్సవాల్లో భాగంగా కొయ్యూరు పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు ఎస్సై కిషోర్ వర్మ విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థులకు మహిళలు భద్రత సైబర్ నేరాలపై అవగాహనతో పాటు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలో తెలియజేశారు. విద్యార్థులు విద్యలో రాణిస్తూ భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని అలాగే పోలీస్ శాఖలో చేరి దేశ సేవ చేయాలని ప్రోత్సహించారు అనంతరం పోలీసులు ఉపయోగించే వివిధ ఆయుధాలు కమ్యూనికేషన్ పరికరాలు వాహనాల చూపించి వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం నిరంతరం ఎలా పనిచేస్తుందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బందితోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అనకాపల్లి జిల్లా వైసీపీ యూత్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన కంబే వీర వెంకట వర్మ అనే వంశీ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** వైయస్సార్సీపి యువజన విభాగం యూత్ అనకాపల్లి జిల్లా సెక్రెటరీగా నాతవరం గ్రామానికి చెందిన కంబే వీర వెంకట వర్మ అనే వంశీ నియమితులు అయ్యారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రతిపాదనలతో వంశీని నియమిస్తూ వైసిపి కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలకు నా వంతు నేను న్యాయం చేస్తానని పార్టీ ఆదేశాల మేరకు లోబడి పార్టీ బలోపేతం కోసం రాష్ట్ర జిల్లా మండల గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కి అనుగుణంగా పనిచేసే పార్టీ ప్రతిష్టకు నిరంతరము పనిచేస్తానని ఆయన అన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల యూనియన్ అధ్యక్షుడిగా పలాసి గంగాధర్ ఎన్నిక.



**జి.మాడుగుల, మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించి యూనియన్ అధ్యక్షుడిగా పలాసి గంగాధర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని 17 పంచాయతీలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు పలాసి గంగాధర్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం త్వరలోనే శ్రమ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు చేయించనున్నట్లు తెలిపారు. ప్రమాదాలు సంభవించినప్పుడు కార్మికుల కుటుంబాలకు భీమా సాయం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే యూనియన్ ఆధ్వర్యంలో పొదుపు పథకాన్ని కూడా ప్రారంభించి, అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు కార్మికులకు ఆర్థికంగా అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశానికి పాడేరు మండల భవన నిర్మాణ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు రాంబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని 17 పంచాయతీలకు చెందిన కార్మికులు సమావేశంలో పాల్గొన్నారు.

# మొల్లేరు అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం పట్టుకునేందుకు అటవీశాఖ ప్రత్యేక చర్యలు

**గంగవరం, మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లాలోని గంగవరం మండలం మొల్లేరు పంచాయతీ పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచారం స్థానిక ప్రజల్లో ఆందోళనకు కారణమైంది. గత రెండు రోజులుగా ఏలేశ్వరం ప్రాజెక్ట్ అటవీ పరిధిలో పెద్దపులి తిరుగుతున్నట్లు సమాచారం రావడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమై ప్రత్యేక చర్యలు చేపట్టారు. మొల్లేరు పంచాయతీ పరిధిలోని ట్యాంక్ బీడీ సమీప అటవీ ప్రాంతంలో ఈ పెద్దపులి కనిపించినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. నిన్న ఉదయం అదే ప్రాంతంలో ఉన్న ఎత్తైన పులికొండపై పులి కనిపించిందని స్థానికులు వెల్లడించారు. కాగా ఈరోజు ఉదయం పక్కనే ఉన్న ఊటలమెట్ట ప్రాంతానికి చేరినట్లు సమాచారం అందింది. దీంతో గ్రామాల్లో భయాందోళన నెలకొంది. ఈ పరిణామంపై స్పందించిన అటవీశాఖ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పులిని సురక్షితంగా పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు ప్రారంభించారు.



ఇందుకోసం శ్రీశైలం నుంచి ప్రత్యేక రిస్క్యూ బృందాన్ని రంగంలోకి దింపినట్లు అధికారులు తెలిపారు. పులిని బంధించేందుకు అటవీ ప్రాంతంలో మూడు ప్రత్యేక బోనులు ఏర్పాటు చేశారు. ఆ బోనుల వద్ద అటవీశాఖ సిబ్బంది నిరంతరం పహారా కాస్తూ పరిస్థితిని గమనిస్తున్నారు. పులిని బోనులోకి రప్పించేందుకు ఆ ప్రాంతంలో రెండు ఆవులను కూడా కట్టినట్లు అధికారులు వెల్లడించారు. పులి సంచారం నేపథ్యంలో మొల్లేరు పంచాయతీ పరిసర గ్రామాల ప్రజలు




అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు. అవసరం లేకుండా అడవి ప్రాంతాలకు వెళ్లకుండా ఉండాలని, రాత్రి వేళల్లో బయట తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. అటవీశాఖ బృందం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ పులిని సురక్షితంగా పట్టుకునేందుకు చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# మహిళా దినోత్సవ వేడుకల్లో మానవ హక్కుల సేవలకు గుర్తింపు బత్తిన రామకృష్ణకు ఘన పౌర సన్మానం



**గోకవరం, మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా మహిళా సాధికారతకు ప్రాధాన్యతను తెలియజేస్తూ నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మానవ హక్కుల పరిరక్షణలో విశిష్ట సేవలు అందిస్తున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణకు పౌర సన్మానం చేసి గౌరవించారు. మానవ హక్కుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపాలెం ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాసు నాయకత్వం వహించారు. ఎన్టీఆర్ జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షురాలు జి. అర్చన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల ఫౌండేషన్ మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు డాక్టర్ ఏనుముల రుక్మిణి, జాతీయ ఉపాధ్యక్షురాలు డాక్టర్ శాంతిబాయి, ప్రముఖ సిద్ధాంతి తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, న్యాయవాది టి. శోభ, ప్రముఖ గాయని యాంకర్ బి. ఉషారెడ్డి, కాకినాడ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ కె. రాజమాణిక్యం, కోడి అబ్రహం, రాజమండ్రి ప్రతినిధి ఎం.ఎస్.ఎస్. కుమారి, పశ్చిమగోదావరి ప్రధాన కార్యదర్శి కె. జయమణి, తూర్పుగోదావరి ప్రధాన కార్యదర్శి బి. సువర్ణవేణి, పశ్చిమగోదావరి అధ్యక్షురాలు డి. చండీరాణి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సమాజ సేవ, విద్య, సాంస్కృతిక రంగాలు వంటి వివిధ విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన సుమారు వందమంది మహిళలను ఘనంగా సన్మానించారు. మహిళల ప్రతిభను ప్రోత్సహించడం మరియు సమాజంలో వారి పాత్రను గుర్తించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యంగా నిలిచింది. అనంతరం మానవ హక్కుల ఫౌండేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాసు మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బత్తిన రామకృష్ణలను మహిళా ప్రతినిధులు సాలువా కప్పి, పూలమాలలు వేసి, కిరీటం పెట్టి ఘనంగా పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా బత్తిన రామకృష్ణ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, మహిళల హక్కులు మరియు గౌరవం కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళల సాధికారత ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని ఆయన తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థినీలకు వివరించిన ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం

-- సైబర్ నేరాలు,పోక్సో చట్టం తదితర విషయాలపై అవగాహన

**ప్రత్తిపాడు, మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం విద్యార్థినీలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా



దినోత్సవం అంటే మహిళల సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక,రాజకీయ విజయాలను గుర్తించి గౌరవించే రోజు అని,లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం,మహిళా సాధికారతను చాటడం,మహిళల హక్కుల గురించి అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ప్రజలకు బాల బాలికల చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు,పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు,ముఖ్యంగా ఫోక్సో చట్టం గురించి వివరించారు. సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,స్టేషన్ సిబ్బంది గోవింద్ పాల్గొన్నారు.

# తెర్నేకల్ గ్రామంలో జిల్లా ఉన్నతాధికారుల పర్యటన

1.50 కోట్లతో డ్రైనేజీ పనులకు ప్రతిపాదనలు



**దేవనకొండ మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఉన్నతాధికారుల బృందం శుక్రవారం తెర్నేకల్ గ్రామంలో విస్తృతంగా పర్యటించింది. గ్రామంలోని పారిశుద్ధ్య పనులను మరియు ప్రధాన డ్రైనేజీ కాలువలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. తెల్ల వంకలోని కోళ్ల ఫారం లక్ష్మమ్మ గుడి నుండి పశువుల ఆసుపత్రి, ఉప్పర కలవర్టు మరియు మాల వీధిలోని సమాధుల వరకు సుమారు 1.5 కిలోమీటర్ల మేర డ్రైనేజీ కాలువను అధికారులు తనిఖీ చేశారు. ఈ డ్రైనేజీ పునర్నిర్మాణం మరియు అభివృద్ధి కోసం 1.50 కోట్లతో (కోటి యాభై లక్షలు) అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని అధికారులు వెల్లడించారు. వంక పరివాహక ప్రాంతంలోని ఆక్రమణలు, కాలువలపై ఉన్న కట్టడాల విషయంలో గ్రామస్తులు, రాజకీయ నాయకులు సహకరించాలని అధికారులు కోరారు. వంకను సర్వే చేసి, హద్దులు నిర్ణయించి, గ్రామ పంచాయతీ తీర్మానం అందజేస్తే పనులు వెంటనే ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, ఆర్ డబ్ల్యు ఎస్ జిల్లా అధికారి మనోహర్, డివిజన్ అధికారి మల్లికార్జున, ఎంపీడీఓ జ్యోతి, ఏఈ మురళి మోహన్, సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ మరియు టీడీపీ, జనసేన, వైసీపీ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామస్తులందరూ సమన్వయంతో సర్వేకు సహకరించి, పంచాయతీ తీర్మానం త్వరగా పూర్తి చేస్తే ఈ భారీ బడ్జెట్ పనులు ఆగిపోకుండా సకాలంలో పూర్తయ్యే అవకాశం ఉంది.

# సిడిపివో పద్మావతి ఆదేశాలతో అంగన్వాడీ సిబ్బందికి వైద్య పరీక్షలు



**ప్రత్తిపాడు, మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం రాచపల్లి, పెద్దిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ సిబ్బందికి ప్రత్తిపాడు ప్రాజెక్ట్ సిడిపివో పద్మావతి ఆదేశాలతో రాచపల్లి,పెద్దిపాలెం మెడికల్ ఆఫీసర్లు ఉషశ్రీ,యస్వశ్రీల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసారు. అలాగే గర్భిణీ స్త్రీలకు మాతృత్వంపై,ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం గురించి అవగాహన కల్పించారు. ఈ అంగన్వాడీ సూపర్వైజర్లు చక్రవేణి,మంగారత్నం,అంగన్వాడి సిబ్బంది,మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వైపాలెం ఐటిడిఏ యూత్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించిన శ్రీశైలం ప్రాజెక్ట్ అధికారి పి.వి.యస్ నాయుడు



**యర్రగొండపాలెం మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం లోని యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులను ఐటిడిఏ చెంచు-శ్రీశైలం ప్రాజెక్టు అధికారి పి.వి.యస్ నాయుడు శుక్రవారం సందర్శించడం జరిగింది. అక్కడ టైలరింగ్, డ్రైవింగ్ మరియు ఇతర రంగాలలో శిక్షణ పొందుతున్న యువతి, యువకులను శిక్షణా తరగతులు మరియు కల్పిస్తున్న వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. శిక్షణ పొందుతున్న యువతి, యువకులు కొన్ని సదుపాయాలు కావాలని అడగగా వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. చెంచు గిరిజనుల అభివృద్ధికి ప్రభత్వం మరియు ఐటిడిఏ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన ప్రతిఒక్కరూ మీ కుటుంబాలకు అన్నివిధాలుగా అండగా ఉండాలని తెలిపారు. వీరి వెంట ఐటిడిఏ వెలుగు ఏపీడి పీక్లా నాయక్ ఉన్నారు .

# రామవరంలో రామ కోవెల పునర్నిర్మాణం సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలంరామవరం లో రామకోవిల పునర్నిర్మాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కనుల పండుగ జరిగింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 5000 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ రోహిణి విజయ దుర్గ ఆటోమొబైల్స్ అండ్ మెకానిక్ షోరూం ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, రాజానగరం ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి





**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటలో జే వి ఆర్ సర్కిల్ జాతీయ రహదారి ప్రక్కన టీవీఎస్ షోరూం ఎదురుగా శ్రీ రోహిణి విజయ దుర్గ ఆటోమొబైల్స్ అండ్ మెకానిక్ నూతన షోరూం ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు గౌరవ శ్రీ జ్యోతుల నెహ్రూ గారు, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ , విశిష్ట అతిథులుగా రాజనగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా షాపు యజమాని యల్లపు అశోక్ మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జగ్గంపేటలో శ్రీ రోహిణి విజయ దుర్గ ఆటోమొబైల్స్ అండ్ మెకానిక్ షో రూమ్ మా అభిమాన నేతల చేతుల మీదుగా ప్రారంభించుకుందాం అని అందరూ మీ చల్లని దీవెనలు అందించి మా అభివృద్ధి కి సహకరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, నీలం శ్రీను, జంపన రవి వర్మ, పెనగంటి బాబ్జి, పీలా మహేశ్వరరావు, అడబాల కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పీఎం జన్మన్ గృహాలు నిర్మాణపు పనులు వెంటనే చేపట్టాలి

ఈ నెలలో పనులు చేపట్టకపోతే లబ్ధిదారులు గృహాలు రద్దు అవుతాయి

హౌసింగ్ శాఖ పిడి బి బాబు నాయక్



**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** ప్రధానమంత్రి ఆవాస్ యోజన,పీఎం జన్మన్ గృహాల లబ్ధిదారులు గృహాలు నిర్మాణపు పనులు ఈ నెలలో చేపట్టకపోతే అవన్నీ రద్దవుతాయని హౌసింగ్ శాఖ పిడి బి బాబు నాయక్ తెలిపారు. మండలంలో చింతలపూడి గ్రామంలో పర్యటించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన మరియు పిఎం జన్మన్ పథకాలతో నిర్మించుకుంటున్న లబ్ధిదారుల ఇల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి బాబు నాయక్ మాట్లాడుతూ గతంలో మంజూరైన లబ్ధిదారులు అందరికీ పై విషయాలు ఇప్పటికే తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు. మార్చి నెలాఖరులోగా పనులు చేపట్టకపోతే అవన్నీ రద్దయిపోయే అవకాశం ఉందని తెలియజేశారు. నిర్మాణాలకు చేపడుతున్న లబ్ధిదారులకు పేమెంట్లు వేణి వెంటనే వారి అకౌంట్లో పడేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల హౌసింగ్ ఏఈ ఉమామహేష్ వర్క్ ఇన్స్పెక్టర్లు గిరీష్ గోవిందు ఇంజనీరింగ్ అసిస్టెంట్ తోపాటు గ్రామ పెద్దలు కూటమి నాయకులు హౌసింగ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సై సూర్యచంద్రరావు కుమార్తె పెళ్ళి వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా



**ఆలమూరు,మార్చి 6(అఖండ భూమి న్యూస్):** సుదీర్ఘ కాలం ఆలమూరు పోలీస్ స్టేషన్ లో పనిచేసి ఎస్సై గా పదోన్నతి పొందిన ఎస్సై దామిశెట్టి సూర్యచంద్రరావు,రాజకుమారి దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి ప్రశాంతి-రామకృష్ణ ల వివాహం గురువారం రాత్రి అయినవిల్లి వినాయకసదన్, టిటిడి కళ్యాణమండపంలో అత్యంత వైభవంగా జరిగినది. ఈ పెళ్ళి వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి దీవించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ కార్యక్రమంలో ఎలుగుబంటి సాయిబాబా, ఆంధ్రప్రదేశ్ ఐక్య కాపునాడు ఆలమూరు మండలం ప్రెసిడెంట్ గొర్రిపూడి పెదకాపు,పంచాయితీ బోర్డు మెంబర్లు ఎలుగుబంటి బుూరయ్య,ఎరుకొండ గణేష్,లంకె వెంకటరెడ్డి,శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మెన్ శ్రీపతి వీర్రాజు,సూరపురెడ్డి సుబ్బారావు(జ్యోతి సుబ్బారావు),ప్రముఖ వ్యాపారవేత్త వెత్సా శ్రీనివాసు,రావూరి శివ,గుబ్బల ప్రసాద్,నార్గని సెంథిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


# అగ్ని ప్రమాదంలో పశువుపాక, గడ్డివాము దగ్ధం,పాడి గేదెకు తీవ్ర గాయాలు





**ఆలమూరు,మార్చి 6(అఖండ భూమి న్యూస్):** అగ్నిప్రమాదం సంభవించి పశువులపాక, గడ్డివాము దగ్ధం కావడంతో పాటు పాడి గేదె తీవ్ర గాయాలైన సంఘటన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు కథనం ప్రకారం ఆ గ్రామంలో వివాస్పదంగా ఉన్న నర్సిపూడి లంక భూముల్లో మంటలు చెలరేగాయి. 12 ఏళ్లగా సుమారు 30 ఎకరాల ఈ లంక భూమి వివాదాల కారణంగా ఖాళీగా ఉంది. ఆ భూములో పిచ్చి మొక్కల పెరిగిపోయి ఎండిపోవడం వల్ల గురువారం రాత్రి ఆ భూముల్లో మంటలు వ్యాపించాయి. అలాగే ఆ భూమిని ఆనుకుని ఉన్న కొనగల సుబ్బారావుకు చెందిన పశువులపాక, గడ్డివాము దగ్ధమైంది. గ్రామంలోకి సమాచారం రాగానే యువకులు అక్కడికెళ్లేలోపే అవన్నీ కాలిబూడదయ్యాయి. అయితే ఆ పశువుల పాకలో ఉన్న విలువైన పాడిగేదె కూడా తీవ్రంగా గాయపడింది. అదేవిధంగా అరటి చెట్లకు వేసే మూడు వేల వెదురు గెడలు,ఓ సైకిల్ కూడా ఈ ప్రమాదంలో కాలిపోయాయి.


# ఎస్సై సూర్యచంద్రరావు కుమార్తె పెళ్ళి వేడుకలో పాల్గొన్న ఆలమూరు పోలీస్ సిబ్బంది



**ఆలమూరు,మార్చి 6(అఖండ భూమి న్యూస్):** సుదీర్ఘ కాలం ఆలమూరు పోలీస్ స్టేషన్ లో పనిచేసి ఎస్సై గా పదోన్నతి పొందిన ఎస్సై దామిశెట్టి సూర్యచంద్రరావు,రాజకుమారి దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి ప్రశాంతి-రామకృష్ణ ల వివాహం గురువారం రాత్రి అయినవిల్లి వినాయకసదన్, టిటిడి కళ్యాణమండపంలో అత్యంత వైభవంగా జరిగినది. ఈ పెళ్ళి వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలమూరు ఎస్సై జి నరేష్, పోలీస్ సిబ్బంది చిట్టిబాబు, అప్పాజీ, రమ్య, రాజు తదితరులు.

# కాకరపాడు గురుకుల కాలేజీ ప్రిన్సిపల్ డిప్యూటీ వార్డెన్ సస్పెండ్

మండల గిరిజన సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కుమార్ వెల్లడి



**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** మండలంలో కాకరపాడు గురుకుల కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణుడు డిప్యూటీ వార్డెన్, ఏఎన్ఎం లీలావతిని సస్పెండ్ చేస్తూ రాష్ట్ర గురుకులం కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారని మండల గిరిజన సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కుమార్ తెలిపారు. ఫిబ్రవరి 28 అర్ధరాత్రి పిల్లలకు పెట్టాల్సిన వివిధసరుకులను పక్కదారి పడుతుండగా పిడి ఉదయ్ సెక్యూరిటీ సిబ్బంది పట్టుకుని అధికారులకు తెలియజేశారు. దీంతో ప్రిన్సిపల్ లక్ష్మణుడు డిప్యూటీ వార్డెన్ ఏఎన్ఎం లీలావతిపై విచారణ జరిపి నివేదిక ఉన్నతాధికారులకు అందించడంతో గురుకుల కార్యదర్శి వారి ఇరువురుపై చర్యలు చేపట్టడం జరిగిందని ఏ టి డబ్ల్యూ క్రాంతి కుమార్ తెలిపారు. అలాగే అదే కళాశాలలో పనిచేస్తున్న వర్కర్ను అరకు కాలేజీకి బదిలీ చేయడం జరిగిందన్నారు. కాకరపాడు ప్రిన్సిపల్ గా కెమిస్ట్రీ లెక్చరర్ జె సత్యనారాయణ ను ఎఫ్ఏసి ప్రిన్సిపాల్ గా నియమించినట్లు తెలిపారు

# పొందూరి వారి వివాహ వేడుకలకు హాజరైన యువ నాయకులు నిఖిల్



**మాచవరం మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం కొత్త గణేషన్ పాడు మాజీ సర్పంచ్ పొందూరి నరసింహారావు కుమార్తె రమ్యశ్రీ వివాహ వేడుకలకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కుమారుడు యువ నాయకులు యరపతినేని నిఖిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు రమ్యశ్రీ ధీరజ్ అక్షింతలు వేసి ఆశీర్వదించారు అనంతరం శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పిల్లుట్ల గ్రామ సర్పంచ్ లగవరపు శివపార్వతి సాంబశివరావు మాచవరం మండలం టిడిపి నాయకులు పాల్గొన్నారు పొందూరి నరసింహారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు


# ఏడిద తేజస్విని జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

ఆర్థిక సహాయం అందించిన చింతకాయల రాజేష్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామానికి చెందిన యువ బాక్సర్ ఏడిద తేజస్విని జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చింతకాయల రాజేష్ బాబు అన్నారు ఏబీఎన్ కళాశాలలో బీఎస్సీ చదువుతున్న తేజస్విని ఇప్పటికే అంతర్ కళాశాల స్థాయి మరియు రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటుకుంది తాజాగా ఆంధ్ర యూనివర్సిటీ ఆధ్వర్యంలో పంజాబ్ లో జరిగే జాతీయస్థాయి ఛాంపియన్షిప్ కు ఎంపిక అవడం మన ప్రాంతానికి గర్వకారణమని యాదవ్ కుటుంబానికి చెందిన క్రీడాకారిణి పోటీలకు వెళ్లేందుకు ఆర్థికంగా ఉండాలా అన్న ఆలోచనతో రాజేష్ బాబు స్థానిక కృష్ణ ప్యాలెస్ యజమాని బంగారు రాజు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈనెల తొమ్మిదవ తేదీన జరిగే పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున పోటీపడుతూ రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని తేజస్విని కోరారు

# యువస్పందన సేవలు భేష్! రిటైర్డ్ ఆర్.జె.డి రాజేశ్వరి



**పత్తికొండ మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ యువ స్పందన సొసైటీ సేవ లు అభినందనీయమని రిటైర్డ్ కడప రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రాజేశ్వరి తెలిపారు. గురువారం పత్తికొండ పట్టణంలోని తేరుబజార్ యందు దగ్గర ఉన్న యువ స్పందన స్టడీ సర్కిల్‌ను కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ (రిటైర్డ్), పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి సందర్శించి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ. యువస్పందన సంస్థ గత పదేళ్లు గా విద్య, వైద్యం మరియు పర్యావరణ రంగాలలో నిస్వార్థంగా 100కు పైగా సే వా కార్యక్రమాలు నిర్వహించడం గర్వ కారణమన్నారు. గ్రామీణ ప్రాంత నిరు ద్యోగ యువతకు ఈ స్టడీ హాల్ ఒక వర ప్రసాదం లాంటిది," అని కొనియాడారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమి తం కాకుండా, పోటీ ప్రపంచంలో నిలదొ క్కుకునేలా లక్ష్యంతో ముందుకు సాగా లని సూచించారు. యువస్పందన కల్పి స్తున్న ఇటువంటి గొప్ప వసతులను స ద్వినియోగం చేసుకుని, ఉన్నత శిఖరా లను అధిరోహించి మీ తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురా వాలి,"అని అన్నారు. సంస్థ చేస్తున్న ఈ విశేష కృషికి తన వంతు ప్రోత్సాహంగా రూ. 10,000 ఆర్థిక సాయాన్ని సభ్యుల కు అందజేశారు. అనంతరం యువస్పం దన సభ్యులు రిటైర్డ్ ఆర్జెడి రాజేశ్వరి ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పిడి కన్నయ్య, యువస్పందన సభ్యులు ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సెక్రటరీ నాగరాజ్, డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు రమేష్,లోకనాథ్, శ్రీ రాములు, మునినాయుడు,రాజేశ్వరి, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# రౌతులపూడిలో ఐసిడిఎస్ సిడిపివో వెంకటలక్ష్మి ఆదేశాలతో గర్భిణీ స్త్రీలకు అవగాహన





**రౌతులపూడి,(అఖండభూమి భూమి న్యూస్ మార్చి 6 ):** శంఖవరం ప్రాజెక్టు సిడిపివో వెంకటలక్ష్మి ఆదేశాలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 2 నుంచి మార్చి 20 వరకు జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా రౌతులపూడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేసి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు,ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గైనిక్ డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వస్తున్న అన్ని సేవలు గర్భిణీ స్త్రీలు వినియోగించుకోవాలని,పౌష్టికాహారం తీసికోని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మని ఇవ్వాలని వివరించారు. సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా లబ్ధి పొందడానికి ఏఏ డాక్యుమెంట్స్ సమర్పించాలి ఎక్కడ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని విషయాన్ని గర్భిణీ స్త్రీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి సిహెచ్సి వైద్యులు,గైనిక్ డాక్టర్ సౌమ్య,ఐసిడిఎస్ సిబ్బంది ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు ఐసిడిఎస్ సూపర్వైజర్ మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

దళిత బహుజన రిసోర్స్ ఆధ్వర్యంలో

కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ





**పల్నాడు మార్చి 6 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 సందర్భంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ ఎస్సీ హాస్టల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తెనపల్లి టౌన్ సి.ఐ నాగమల్లేశ్వరరావు హాజరై మాట్లాడుతూ మహిళల భద్రత, హక్కులు మరియు సమాజంలో మహిళల పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ హక్కులను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే మహిళా పోలీసులు లక్ష్మీ, తిరుముల రేవతి నళిని కార్యక్రమంలో పాల్గొని మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలు మరియు పోలీస్ సహాయంపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సుమని కూడా పాల్గొన్నారుకార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని మహిళా సాధికారతపై అవగాహన పొందారు మహిళలను గౌరవించడం, వారికి సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని వక్తలు పేర్కొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ మహిళల దినోత్సవ వేడుకలు

బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి.



**రంగారెడ్డి మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎర్రమంజిల్ లో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు అన్ని రంగాలలో వెనకంజలో ఉన్నారని. రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను ముందంజలో ఉండడానికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆమె కోరారు. మహిళలకు వర్తింపజేసే చట్టాలు అమలు కావడం లేదనివ్యాఖ్యనించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సరోజారెడ్డి. మేరీ సలోమాన్. తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి కోసం ప్రజా పాలన ప్రతిజ్ఞ చేసిన ప్రజాప్రతినిధులు, ప్రజలు




**మోత్కూర్ మార్చి 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు గలగల ఇంద్రియ నగర్ కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమ నరసయ్య ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పట్టణ అభివృద్ధి కోసం చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు....

# ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆశాలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. రమీజాబి డిమాండ్.



**దేవనకొండ మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.రమీజాబి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శుక్రవారం దేవనకొండ లో ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధిక అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆశా వర్కర్స్ ను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలన్నారు. అంతవరకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సదుపాయాలు ఆశా వర్కర్లకు కల్పించాలన్నారు. 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. సాధారణ సెలవులు, వేతనంతో కూడిన మెటర్నటీ సెలవులు ఇవ్వాలన్నారు. ఆశాలకు రికార్డులు, నాణ్యమైన యూనిఫామ్ సరఫరా చేయాలన్నారు. గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. డిఎం అండ్ హెచ్ఓ సంతకంతో కూడిన గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. యాప్ లలో సమాచారాన్ని అప్లోడ్ చేయడానికి కనీసం 5జి ఫోన్లు ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి పని భారం తగ్గించాలన్నారు. ఏ.ఎన్.ఎం,జి.ఎన్.ఎమ్ పూర్తిచేసిన ఆశా కార్యకర్తలకు ఉద్యోగ సర్వీసును అప్రెంటిస్ గా పరిగణించి ఏఎన్ఎం గా పదోన్నతి కల్పించాలన్నారు. రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, నెలకు పెన్షన్ 10 వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఆశా కార్యకర్త డ్యూటీలో మరణిస్తే ఎక్స్గ్రేషియా 5 లక్షలు చెల్లించాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, మరణించిన ఆశాల దహన సంస్కారాలు ఖర్చులకు గాను 20 వేలు ఇవ్వాలన్నారు. ఆశాలకు ప్రమాద బీమా 10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ ఉచితంగా ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న లెప్రసీ, టీబి, కరోనా అలవెన్స్ బకాయిలు ఇవ్వాలన్నారు. ఆశా కార్యకర్తలకు సంబంధం లేని పనులు చేయించరాదని వారు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలపై రాజకీయ నాయకులు వేధింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు తులసమ్మ, నాగలక్ష్మి, రాధ,అరుణ, సువర్ణ, నాగలక్ష్మి, హైమావతి, సుజాత, కృష్ణవేణి, విజయలక్ష్మి, రాజమ్మ, కాంతమ్మ, జైనబీ, లక్ష్మీ ప్రసన్న, అనసూయ, సరోజ, అరుణ, జ్యోతి,మీనా, వరలక్ష్మీ,రామక్క,శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం చిత్త సిద్ధిలేని పాలకులు

ఉత్సవ విగ్రహాలుగా ఎమ్మెల్యేలు...

పెండింగ్ ప్రాజెక్టులపై అసెంబ్లీలో నోరు విప్పండి....

జిల్లాలో మూసి ప్రక్షాళన, గోదావరి జలాల వినియోగంపై డిపిఆర్ ను ప్రకటించాలి....

మార్చి, ఏప్రిల్ ప్రజా పోరాట మాసాలు....

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జహంగీర్...

**భువనగిరి మార్చి 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా లోని ప్రజా సమస్యలపై మార్చి 8 నుండి 31 వరకు ఇంటింటికి సిపిఎం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను అధ్యయనం చేసి, గ్రామీణ ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ చెప్పారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. రోజులు గడుస్తున్న, పాలకులు మారుతున్న జిల్లా అభివృద్ధిలో మాత్రం పురోగతిలో లేదని ఆరోపించారు. జిల్లా ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా మౌలిక సమస్యలు ఎందుకు పెండింగ్లో ఉన్నాయో జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రజలకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం అని, జిల్లాలో సారవంతమైన భూములు ఉన్న సరైన సాగునీటి వస్తువులు లేక పంట పొలాలు బీలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న బస్వాపురం ప్రాజెక్టు పనులు నిధులు లేక పూర్తి కావడంలేదని ఆరోపించారు. ఆలేరు ప్రాంతానికి సాగునీరు అందించే గంధ మల్ల రిజర్వాయర్ కు సరైన నిధులు ఇచ్చి పనులను వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునుగోడు ప్రాంతానికి జీవనాధారమైన డిండి ఎత్తిపోతలలో భాగమైన శివన్న గూడెం ప్రాజెక్టు పనులు, కాలువల పనులు నిధులను ముందుకు సాగడం లేదని చెప్పారు. ఇలాంటి సాగునీటి వసతులు లేని సంస్థాన్ నారాయణపురం మండలానికి రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ఎంతో అవసరమని గుర్తు చేశారు. ఈ సమస్యలపై రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాడుతామని చెప్పారు. బొమ్మలరామారం, తుర్కపల్లి, భువనగిరి, బీబీనగర్ మండలాలకు సాగునీరు అందించే శామీర్పేట జలాశయాన్ని కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి గోదావరి జనాలతో నింపడం ద్వారా రెండు పంటలకు నీరు అందుతాయని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి సూచించారు. జిల్లా ఆరోగ్య రంగంలో సైతం వెనుకబడిందని అన్నారు. పూర్తిస్థాయి వైద్యం అందక జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వసతులు, వైద్య పరికరాలు సైతం లేవని, వైద్యం చేయాల్సిన డాక్టర్లు సైతం లేరని వివరించారు. రామన్నపేట, మోత్కూర్, ఆలేరు మండల కేంద్రాల్లోని ప్రభుత్వ హాస్పిటల్లో 100 పరకాల హాస్పిటల్ గా ఏర్పాటు చేస్తున్నామనే హామీ హామీగానే మిగిలిపోతుందని అన్నారు. వెంటనే జిల్లావ్యాప్తంగా వైద్య రంగానికి తగిన నిధులు కేటాయించి, ప్రభుత్వ హాస్పిటల్ ను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటల వైద్యం అందించే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలలు, చౌటుప్పల్లో డిగ్రీ కళాశాలలు లేక పేద, మధ్యతరగతి విద్యార్థులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాభివృద్ధి కోసం ఈ బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దళితవాడలు, గిరిజన తండాలు సమస్యలకు నిలయంగా మారి, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని అన్నారు. చిట్యాల, భువనగిరి ప్రధాన రహదారుల వెడల్పు, ఆలేరు రెవిన్యూ డివిజన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు పోరాడి సాధించిన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర




చేస్తుందని ఆరోపించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థిక విసలవాటు కల్పిస్తున్న ఉపాధి హామీ పనులలో కేంద్ర ప్రభుత్వం తన వాటాను తగ్గించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నూతన లేబర్ కోట్ల ద్వారా ఎనిమిది గంటల పనిని 12 గంటలకు చేయడం, నూతన విద్యుత్తు, విత్తన సవరణ చట్టాల ద్వారా రైతాంగాన్ని, సామాన్యులను నిలువునా ముంచే బిజెపి పాలనను ఎండ కట్టేందుకు ప్రజలంతా సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన వ్యవసాయ కూలీల కు సంవత్సరానికి 12 వేల రూపాయలు, మహిళలకు ప్రతినెలా 2500 రూపాయలు, పెన్షన్ పెంపు, ఆడపిల్లల పెళ్లికి ప్రభుత్వ భరోసా, ఉద్యోగ కల్పన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. అన్ని వర్గాల సమస్యల సాధనకు ఏప్రిల్, మే మాసాలలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా నాయకులు బోలగాని జయరాములు, తదితరులు పాల్గొన్నారు....

# చండూరులో ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' ప్రారంభం...!

చండూరు మున్సిపాలిటీలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక షురూ

మార్చి 6 నుండి 15 వరకు ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు




**చండూరు మున్సిపాలిటీ మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్) కార్యక్రమం శుక్రవారం నాడు 9 గంటలకు మున్సిపల్ ఆఫీస్ ప్రక్కన ఉన్న గెస్ట్ హౌస్ నందు ప్రజా ప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలచే కార్యక్రమము ప్రారంభించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది..ఇట్టి కార్యక్రమములో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తేది ఈనెల మార్చ్ 6 నుండి మార్చ్ 15 వరకు మున్సిపాలిటీ ప్రతి వార్డులో నిర్వహించే స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ మరియు పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ మరియు రోజు వారిగా చేసే కార్యకలాపాలను మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం వివరించడం జరిగింది.. చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ..మున్సిపాలిటీ అన్ని వార్డులలో దోమల నివారణకు ఫగ్గింగ్ చేయించమని, ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ లో భాగంగా అన్ని వార్డులలో బ్లీచింగ్ చేయిస్తామని చెప్పడం జరిగింది..ఇట్టి కార్యక్రమములో చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ కోడి శ్రీనివాసులు, చండూరు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ,మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం,కౌన్సిల్ సభ్యులు 1వ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి-చంద్రశేఖర్, 2వ వార్డు కౌన్సిలర్ బుషిపాక వాసు,3వ వార్డు కౌన్సిలర్ సామ సుజాతయాదవ్ రెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ జెల్ల ధనమ్మ-శ్రీనివాసులు,5వ వార్డు కౌన్సిలర్ కోన్ రెడ్డి మధు,7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మ-వెంకన్న,9వ వార్డు కౌన్సిలర్ కలిమికొండ పారిజాత-జనార్ధన్, 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఐతరాజు మల్లేష్,జున్ను,మున్సిపల్ సిబ్బంది,మహిళా సంఘ సభ్యులు,మరియు పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు...!

చండూరులో కొత్త బోరు మోటార్ల ప్రారంభం

**మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, చండూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. మున్సిపాలిటీలోని 3, 6 మరియు 9వ వార్డులలో నీటి సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నూతనంగా బోర్లు వేయించి, వాటికి మోటార్లను బిగించారు. శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఈ నూతన మోటార్లను ప్రారంభించి, నీటి సరఫరాను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు..ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం : ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. పట్టణంలోని పలు వార్డుల్లో భూగర్భ జలాలు తగ్గడం వల్ల నీటి ఎద్దడి ఏర్పడిందని, దీనిని గమనించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేశారని తెలిపారు. వేసవిలో ఏ ఒక్క వార్డులో కూడా నీటి సమస్య రాకుండా చూస్తామని, ప్రజలకు నిరంతరం రక్షిత మంచినీటిని అందించడమే తమ ప్రభుత్వ మరియు మున్సిపాలిటీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు..పాల్గొన్న ముఖ్య నేతలు : ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కల్లెట్ల మారయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ వార్డుల కౌన్సిలర్లు : 1వ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి-చంద్రశేఖర్ 2వ వార్డు కౌన్సిలర్ బుషిపాక వాసు 3వ వార్డు కౌన్సిలర్ సామ సుజాతయాదవ్ రెడ్డి 4వ వార్డు కౌన్సిలర్ జెల్ల ధనమ్మ-శ్రీనివాసులు 5వ వార్డు కౌన్సిలర్ కోన్ రెడ్డి మధు 7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మ-వెంకన్న 9వ వార్డు కౌన్సిలర్ కలిమికొండ పారిజాత-జనార్ధన్,10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్..ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డుల ముఖ్య నాయకులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. తమ వార్డులలో నీటి సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు మరియు మున్సిపల్ పాలకవర్గానికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు..





# పలు కుటుంబాలను పరామర్శించిన గొంగిడి

**ఆత్మకూరు ఎం మార్చి 6.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండలంలోని కాప్రాయపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాలను శుక్రవారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరునియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామాశించారు. ముందుగా బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మైసయ్య మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న ఆమె మైసయ్య నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ యాదగిరి గారి తల్లి గారు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత ఇంద్ర రెడ్డి, నాయకులు కోరే బిక్షపతి, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కొంగరీ యాదగిరి, మాజీ ఎంపిపి భాను, మృతుల కుటుంబ సభ్యులు , బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు..



# ఆదోని ఆర్డీఓ ప్రత్యేక తనిఖీలు



**ఆదోని మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** ఆదోని మండలం పెద్ద హరివనం గ్రామంలో ఆర్డీవో ఆధ్వర్యంలో శుక్రవారం నాలుగు బృందాలచే నిర్వహించిన ఈ తనిఖీలలో మొత్తం 15 టిఫిన్ సెంటర్లు మరియు హోటళ్లను పరిశీలించారు. తనిఖీలలో గృహ అవసరాల కోసం వినియోగించాల్సిన 34 డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్లను అక్రమంగా వ్యాపార అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు గుర్తించబడింది. దీనిపై సంబంధిత హోటల్ మరియు టిఫిన్ సెంటర్ యజమానులపై నిత్యావసర సరుకుల చట్టం (జుంంవత్ఋుశ్రీ జశీఎశీంఱఅవం చాఫ్) సెక్షన్ 6ూ కింద కేసులు నమోదు చేసి, వినియోగంలో ఉన్న సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. గృహ అవసరాల కోసం ఉద్దేశించిన డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార అవసరాల కోసం వినియోగించడం చట్టవిరుద్ధమని తెలియ జేయడమైనది. భవిష్యత్తులో ఎవరైనా ఈ విధంగా అక్రమంగా వినియోగించినట్లయితే సిలిండర్లను స్వాధీనం చేసుకోవడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడమయినది.ఇలాంటి అక్రమాలపై తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని తెలియజేయడమైనది. ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు డొమెస్టిక్ సిలిండర్లను హోటళ్లకు లేదా ఇతర వాణిజ్య అవసరాలకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించిన పక్షంలో, సంబంధిత డిస్ట్రిబ్యూటర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారి లైసెన్సులను రద్దు చేయుటకు చర్యలు చేపట్టబడతాయని తెలియజేయడమైనది. అలాగే, దీపం పథకం కింద ఉచితంగా సరఫరా చేయబడుతున్న సిలిండర్లను ఎవరైనా వినియోగదారులు హోటళ్లకు లేదా వాణిజ్య అవసరాలకు విక్రయిస్తున్నట్లు గుర్తించిన పక్షంలో, వారి సబ్సిడీ రద్దు చేయడమే కాకుండా సంబంధిత ఎల్పీజీ కనెక్షన్లను కూడా రద్దు చేయుటకు చర్యలు తీసుకోబడతాయని ప్రజలు గమనించవలసిందిగా కోరడమైనది. దీపం పథకం కింద ప్రభుత్వం ద్వారా ఉచితంగా సరఫరా చేయబడుతున్న ఎల్పీజీ సిలిండర్లను డెలివరీ చేసే సమయంలో డెలివరీ బాయ్స్ ఎవరైనా వినియోగదారులతో అమర్యాదగా ప్రవర్తించినా లేదా బిల్లులో చూపిన ధర కంటే ఎక్కువ మొత్తాన్ని వసూలు చేసినా, వినియోగదారులు సంబంధిత సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్, మండల తహసీల్దార్ లేదా జిల్లా పౌర సరఫరాల అధికారికి ఫిర్యాదు చేయవచ్చునని తెలియజేయడమైనది. అదేవిధంగా, తమ ఫిర్యాదులను 1967 టోల్ ఫ్రీ నంబర్ కు కూడా తెలియజేయవచ్చునని ప్రజలకు సూచించడమైనది.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా





**డోన్/నంద్యాల, మార్చి 06 (అఖండ భూమి) :** ఈ నెల 9వ తేదీన డోన్ మండలం కొత్త బురుజు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన జరగనున్న నేపథ్యంలో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను సమగ్రంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా స్థాయి అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా కొత్త బురుజు గ్రామానికి వెళ్లే గ్రామాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారుల వెంట చెత్త కుప్పలు, ప్లాస్టిక్ కవర్లు, మద్యం సీసాలు కనిపిస్తున్నాయని పేర్కొంటూ వాటిని తక్షణమే తొలగించి శుభ్రతను కాపాడాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆకస్మికంగా సందర్శించే అవకాశం ఉన్నందున కొత్త బురుజు గ్రామం పూర్తిగా శుభ్రంగా, సక్రమంగా ఉండేలా చూడాలని తెలిపారు. మున్సిపల్ విభాగం వద్ద తగిన సంఖ్యలో సిబ్బంది ఉన్నందున పరిశుభ్రత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే కమ్యూనికేషన్ సదుపాయాల కోసం బీఎస్ఎన్ఎల్ ద్వారా 26 కిలోమీటర్ల లైన్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాలుగు ప్రదేశాల్లో కూల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి క్యాంపులో తాగునీరు, ఆర్వో వాటర్, ప్లాస్టిక్ గ్లాసులు, డస్ట్ బిన్ లు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లా ప్రత్యేకతలను ప్రతిబింబించే విధంగా ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డోన్ ప్రాంతం మైనింగ్, హార్టికల్చర్ మరియు నీటి కొరత ప్రాంతంగా గుర్తింపు పొందినందున మొదటి స్టాల్ లో ఈ అంశాలను ప్రధానంగా ప్రదర్శించాలని తెలిపారు. హార్టికల్చర్ విభాగం ఆధ్వర్యంలో అరటి సాగు సహా ఇతర ప్రధాన పంటల వివరాలను కూడా ప్రదర్శించాలన్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా బెలుం గుహలు మరియు వాల్మీకి గుహల గురించి వివరాలు, వీడియో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచించారు. మొదటి స్టాల్‌ను జిల్లా మరియు డోన్ ప్రాంత ప్రత్యేకతలపై, రెండవ స్టాల్‌ను వెంగలంపల్లె గ్రామ అభివృద్ధిపై, మూడవ స్టాల్‌ను సాసా కార్యక్రమంపై, నాలుగవ స్టాల్‌ను పి4 బంగారు కుటుంబం పథకంపై ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి స్టాల్ వద్ద వివరణ ఇచ్చేందుకు ఇద్దరు లేదా ముగ్గురు అధికారులను మాత్రమే నియమించి, వారి పేర్లను ముందుగానే ఎస్పీకి సమర్పించాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్నం పొలాన్ని సందర్శించే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆ సమయంలో విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి, విలేజ్ సర్వేయర్ మరియు వ్యవసాయ సహాయకుడు మాత్రమే అక్కడ ఉండాలని తెలిపారు. రైతులకు సంబంధించిన వివరాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎండ తీవ్రత కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున నాలుగు అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని, కాన్వాయ్ లో కూడా రెండు అంబులెన్సులు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లలో విద్యుత్ తీగలు, వైరింగ్ వంటి అంశాలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లోడ్ ను దృష్టిలో ఉంచుకుని తగిన విధంగా విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే పార్కింగ్ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, కాన్వాయ్ కు మంచి స్థితిలో ఉన్న వాహనాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలను చేపట్టాలని ఆర్టీఓ సహా సంబంధిత అధికారులకు సూచించారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ లో పురోగతి సాధించాలి

జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు, మార్చి: 06 (అఖండ భూమి) :** జిల్లాలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పురోగతి సాధించాలని జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ కార్యక్రమం పురోగతిపై ఈ ఆర్వో లు, ఏ ఈ ఆర్వోలు, తదితరులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియలో జిల్లా ప్రస్తుతం తక్కువ స్థాయిలో ఉన్నట్లు మరింత పురోగతి సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు, ఆదోని నియోజకవర్గాల్లో మ్యాపింగ్ పనులను మరింత వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పనులు అత్యంత కీలకమైనవి అని పేర్కొంటూ, ప్రతి నియోజకవర్గంలో ఈ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎన్నికల నియోజకవర్గాల పరిధిలో ఉన్న గ్రామాలు, హాబిటేషన్లు, వార్డులు, పోలింగ్ కేంద్రాల వివరాలను సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. మ్యాపింగ్ నిర్వహణలో గ్రామాలు, హాబిటేషన్లు, వార్డులు, పోలింగ్ స్టేషన్ల పరిమితులను స్పష్టంగా గుర్తించి నమోదు చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. అవసరమైనచోట్ల ఫీల్డ్ స్థాయిలో వెరిఫికేషన్ చేయాలన్నారు. అలాగే ప్రతి ఈ ఆర్వో తమ పరిధిలో జరుగుతున్న మ్యాపింగ్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ఫీల్డ్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ, నిర్దేశించిన గడువులోగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, ఈ ఆర్వో లు, తహసీల్దార్లు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌ను కట్టడి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.



**కర్నూలు, మార్చి 06 (అఖండ భూమి) :**జిల్లాలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టడంతో పాటు మైనింగ్‌కు సంబంధించిన అనుమతులను నిబంధనల ప్రకారం మంజూరు చేయాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మైన్స్ అండ్ జియాలజీ శాఖకు సంబంధించిన అంశాలపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రెవెన్యూ, మైనింగ్, అటవీ, పోలీస్ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...సహజ వనరులను సంరక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, అక్రమంగా మైనింగ్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లయితే వెంటనే గుర్తించి అడ్డుకోవాలని, ఇందుకు రెవెన్యూ, మైనింగ్, అటవీ మరియు పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మైనింగ్ అనుమతుల మంజూరు ప్రక్రియలో పారదర్శకత, వేగం ఉండాలని, నిబంధనలకు అనుగుణంగా అర్హులైన వారికి అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ జి. వెంకటేశ్వర్లు, అటవీ శాఖ అధికారి తేజస్వీ, తహశీల్దార్ వెంకట లక్ష్మి, ఉసేన్ సాహెబ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన పొన్నపల్లి ఎస్టీ కాలనీ చెరువు-నిండు ప్రాణాలు నీటిలో మునిగిపోయిన పట్టించుకోని పాలకులు అధికారులు





( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు.

**చెరుకుపల్లి మార్చి 6. (అఖండ భూమి న్యూస్)** మండలంలోని పొన్నపల్లి ఎస్టీ కాలనీ ముందు ఉన్న చెరువు ప్రమాదాలకు నిలయంగా మారింది. గతంలో చెరువు లో మట్టి నిబంధనలకు విరుద్ధంగా లోతుగా త్రవ్వడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికంగా నివాసం ఉంటున్న ఎస్టీ కాలనీ వాసు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. 7 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు లో పడి ఇప్పటికే ఇరువురు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు ఉన్నాయి. గత రెండు రోజులు పాలిచ్చే గేద సైతం చెరువులో పడి బయటికి రాక చనిపోయిందంటే చెరువు ఏ స్థాయిలో ప్రమాదకర పరిస్థితిలో ఉందో అవకతమవుతుంది. చనిపోయిన గేదను సైతం ట్రాక్టర్ తో బయటికి తీయించడం విశేషం. చెరువు చుట్టూ ఎస్టీ కాలనీ వాసులు మరియు నివాసాలు లేని రోజువారి కూలీ నాలి పనులు చేసుకొనే బడుగు కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. చెరువు చుట్టూ కనీస భద్రత వలయం కూడా ఏర్పాటు చేయకపోవడం ప్రమాదాలకు మరింత అవకాశం గా మారింది. చెరువులో 20 అడుగుల లోతు వరకు గతంలో మట్టి తవ్వకాలు జరగడం వల్ల పొరపాటున చెరువులో ఎవరైనా దిగితే లోతు అందక ప్రాణాలు పోగొట్టుకోవాల్సింది పరిస్థితి ఏర్పడుతుంది. ప్రమాదాల నివారణకు కనీస చర్యలు తీసుకోమని కాలనీవాసులు, స్థానికంగా నివాసం ఉంటున్న వారు పలుమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు కానీ, కనీసం పంచాయతీ వారు గానీ తక్షణమే చర్యలు తీసుకొని మరోసారి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడక ముందే చెరువు చుట్టూ కనీసం ఫెన్సింగ్ అన్న ఏర్పాటు చేయాలని స్థానిక నివాసం ఉండేవారు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా పట్టించుకుంటారా...? లేదా పోతే ప్రాణాలేగా మనకెందుకు అని చోద్యం చూస్తారా....? ఉన్నతాధికారులైన స్పందించి స్థానిక అధికారులకు ప్రమాదాల నివారణకు సూచన చేయాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

# నవాబుపేటలో 'క్లీన్ అండ్ గ్రీన్'కు శ్రీకారం

గ్రామ పరిశుభ్రతకు ప్రజలందరూ తోడ్పడాలి





**నవాబుపేట. మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నవాబుపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గీతా రాణి నేతృత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రధాన రహదారులు, వీధులు, కాలనీలలో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. చెత్తను తొలగించడం, పరిసరాలను శుభ్రపరచడం, గ్రామాన్ని పచ్చదనంతో అలంకరించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ గీతా రాణి మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో స్వచ్ఛతను కాపాడుకుంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి వద్ద చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లో వేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎక్కువగా మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ద్వారా గ్రామాన్ని పచ్చదనంతో నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హాజర్ అలీ, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని శుభ్రత కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలు కూడా ముందుకు వచ్చి శుభ్రత కార్యక్రమానికి సహకరించారు. గ్రామ అభివృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ కలిసి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

# ఉపాధి హామీ పథకం కూలీలకు అందని ద్రాక్షలాగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం....

ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం....

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు....



**బూర్గంపాడు మార్చి 6. (అఖండభూమి న్యూస్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఉపాధి హామీ పథకం అందని ద్రాక్ష లాగా చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ఆరోపించారు. శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని ఎస్టీ కాలనీ శ్రీ రామాపురం ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కార్మికులు ప్రస్తుతం ఈ పని చేయలేమని అంటున్నారని చెప్పారు. ఉదయం ఆరున్నర గంటలకు పని ప్రదేశానికి వెళ్తే రెండు గంటల వరకు ఎర్రటి ఎండలో పనిచేయాల్సిన పరిస్థితి కార్మికులకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు పని ప్రాంతంలో నీడ కోసం టెంట్లు, సేవించడానికి మంచినీళ్లు సైతం అందుబాటులో లేవని తెలిపారు. ఉదయం, సాయంత్రం పని ప్రదేశాలలో ఫోటో అప్లోడ్ చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు ప్రత్యేకంగా ఉపాధి హామీ కూలీలు సంఘటితమై, ఆత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పరిరక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# నూతన కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఎస్పీ

శుభాకాంక్షలు తెలిపి సమన్వయంతో పని చేయాలని ఆకాంక్ష



**వికారాబాద్. మార్చ్ 6. అఖండ భూమి న్యూస్ :** వికారాబాద్ జిల్లాకు నూతనంగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ఐఏఎస్‌ను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలపై ఇరువురు అధికారులు సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు మరింత సమర్థవంతంగా జరిగేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ దీపక్ తివారి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజలకు అందించే సేవలు పారదర్శకంగా, వేగవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలలో అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడటంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ అభినందించారు. పోలీస్ శాఖతో కలిసి సమన్వయంతో పని చేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. జిల్లాలో నేర నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళల భద్రత వంటి అంశాలలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కలెక్టర్‌తో సమన్వయంగా పనిచేసేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. జిల్లా పరిపాలన మరింత సమర్థవంతంగా సాగేందుకు పరస్పర సహకారం అవసరమని ఇద్దరు అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా నూతన కలెక్టర్ దీపక్ తివారికి శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లాకు మంచి పరిపాలన అందించాలని ఆకాంక్షించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రజలకు; మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన సాహెబ్ గారి అక్షర-రాకేష్ ల వివాహానికి దోమకొండ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దోమకొండ లోని పెద్దమ్మ కళ్యాణ మండపంలో వారి వివాహం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కుంచాల శేఖర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, సుధాకర్ యాదవ్, మల్లేష్ యాదవ్, కుమ్మరి రాజు, కుమ్మరి విజయ్, పోతుల రాజు, పిన్నెం రామచంద్రం, అందే గణేష్, గాలి బాలకిషన్, నేతుల అశోక్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్ల ఘన సన్మానం...!



**మునుగోడు మార్చి 06 (అఖండ భూమి న్యూస్):** చండూరు మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ మరియు వార్డు కౌన్సిలర్లను మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్ ఘనంగా సన్మానించారు..మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది..నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ..చండూరు మున్సిపాలిటీ అభివృద్ధికి నూతన పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తుందని ఆకాంక్షించారు..పాల్గొన్న ముఖ్య నాయకులు : ఈ సన్మాన కార్యక్రమంలో నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ, చండూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సోము లింగస్వామి పాల్గొన్నారు..వీరితో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు ఖలీల్, నాగరాజు, సైదులు, సమీర్, గురజా రమేష్, ఇరిగి నాగరాజు మరియు ఇతర కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"DOOR NO 12, BLOCK 5, PAPIREDDY COLONY, RAJEEV GRUHA KALPA, CHANDA NAGAR, HYDERABAD, RANGAREDDY, TELANGANA - 500019, "Printed at VSAR PUBLICATIONS, 91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006,TGTEL/25/A3217, E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559